01ATP19_01ATP19.qxd 19-11-2024 PM 11:12 Page 1




అనంతపురం/శ్రీ సత్యసాయి

తెలుగు జాతీయ దినపత్రిక

వార్త

బుధవారం 20 నవంబర్ 2024 పేజీలు : 04


# పేరూరు ప్రాజెక్టుకు నీరు అందించే పనులు ప్రారంభించండి

- అసెంబ్లీలో రాప్తాడు రైతుల ఆవేదనను వినిపించిన ఎమ్మెల్యే పరిటాల సునీత

**అనంతపురం, నవంబర్ 19 ప్రభాతవార్త బ్యూరో**

గత ఐదేళ్లుగా రాప్తాడు నియోజకవర్గంలో రైతులు ఎదుర్కొంటున్న ఇబ్బందులను ఎమ్మెల్యే పరిటాల సునీత అసెంబ్లీ దృష్టికి తీసుకొచ్చారు. మంగళవారం ఆమె అసెంబ్లీలో పేరూరు ప్రాజెక్టుతోపాటు పిఏబిఆర్ పరిధిలోని రైతులు పడుతున్న ఇబ్బందులకు పరిష్కారం చూపాలని విజ్ఞప్తి చేశారు. పెన్నా నదిపై సుమారు 66 ఏళ్ల క్రితం పేరూరు ప్రాజెక్టు నిర్మించారని, ఆ రోజుల్లోనే 1.08 టీఎంసీల కెపాసిటీతో, ఒకకోటి 69 లక్షల రూపాయలు వెచ్చించి రిజర్వాయర్ నిర్మించారని గుర్తు చేశారు. అయితే రిజర్వాయర్ నిర్మించి 66 ఏళ్లు పూర్తయినా, ఇప్పటి వరకు కనీసం 16 సార్లు కూడా



ఏపి అసెంబ్లీలో మాట్లాడుతున్న ఎమ్మెల్యే పరిటాల సునీత

పూర్తిస్థాయిలో నీరు రాలేదన్నారు. 2012 సంవత్సరంలో అప్పటి ప్రతిపక్ష నేత హోదాలో చంద్రబాబు పాదయాత్ర చేస్తున్న సమయంలో పేరూరు ప్రాజెక్టు హంద్రీనీవా జలాలు ఇస్తానని హామీ ఇచ్చారన్నారు. 2012లో ఇచ్చిన హామీ ప్రకారం 804 కోట్ల రూపాయలతో హంద్రీనీవా నుంచి పేరూరు ప్రాజెక్టుకు నీరు అందించే విధంగా చర్యలు చేపట్టారన్నారు. పిఏబిఆర్ కుడికాలువ ద్వారా అనంతపురం జిల్లాలో 29 చెరువులు, శ్రీ సత్యసాయి జిల్లాలో 24 చెరువులు మొత్తం ఉమ్మడి జిల్లాలో 53 చెరువులకు నీరు అందించాల్సిన పరిస్థితి ఉందన్నారు. ఇందుకోసం ఐదు నుంచి ఏడు టీఎంసీల నీరు అవసరం ఉందన్నారు. ప్రభుత్వం ఈ ప్రాంత రైతులను దృష్టిలో ఉంచుకుని 5 నుంచి 7 టీఎంసీలు నీటిని పిఏబిఆర్ కుడి కాలువకు విడుదల చేయాలని పరిటాల సునీత విజ్ఞప్తి చేశారు.

# వడ్డెర్లను ఎస్టీ జాబితాలో చేర్చేలా చర్యలు తీసుకోండి

- ఎమ్మెల్యే పల్లె సింధూర రెడ్డి



అసెంబ్లీలో మాట్లాడుతున్న ఎమ్మెల్యే పల్లె సింధూర రెడ్డి

**పుట్టపర్తి కలెక్టరేట్ నవంబర్ 19 ప్రభాతవార్త**

రాష్ట్రంలో లక్షలాది జనాభా కలిగిన వడ్డెర్లను ఎస్టీ జాబితాలోకి చేర్చేందుకు చర్యలు తీసుకోవాలని పుట్టపర్తి నియోజకవర్గ ఎమ్మెల్యే పల్లె సింధూర రెడ్డి ప్రభుత్వాన్ని కోరారు. శాసనసభలో మంగళవారం ప్రశ్నోత్తరాల సమయంలో వడ్డెర్ల ప్రధాన సమస్యలపై ఎమ్మెల్యే ప్రభుత్వం దృష్టికి తీసుకొచ్చారు. 2014లో ముఖ్యమంత్రి చంద్రబాబు వడ్డెర్లలను ఎస్టీ జాబితాలోకి చేర్చాలని అప్పట్లో సత్యపాల్ కమిటీ వేసి, అప్పటి అసెంబ్లీ సమావేశాల్లో తీర్మానం చేసి కేంద్ర ప్రభుత్వానికి పంపిన విషయాన్ని ఎమ్మెల్యే గుర్తు చేశారు. అయితే ఆ తర్వాత వచ్చిన వైసీపీ ప్రభుత్వం దానిని పూర్తిగా పక్కన పెట్టిందని తెలిపారు. అప్పటి టిడిపి ప్రభుత్వం అసెంబ్లీ ద్వారా తీర్మానం చేసి కేంద్ర ప్రభుత్వ ఆమోదం కోసం పంపిన వడ్డెర కులస్తులను ఎస్టీ జాబితాలో చేర్చేలా వచ్చే పార్లమెంట్ సమావేశాల్లో ఆమోదం పొందేలా కూటమి ప్రభుత్వం ప్రత్యేక చొరవ చూపి, వారికి న్యాయం చేయాలని ముఖ్యమంత్రిని కోరారు.

స్వాతంత్ర సమరయోధుడు వడ్డెర హక్కుల కోసం పోరాడిన వీరుడు వడ్డే ఓబన్న జయంతిని రాష్ట్ర పండుగగా గుర్తించి ప్రభుత్వం నిర్వహించే విధంగా చర్యలు తీసుకోవాలని కోరారు. టిడిపి ఎన్నికల మేనిఫెస్టోలో ఇచ్చిన హామీ మేరకు క్వారీలో పనిచేసే వడ్డెర్లకు రాష్ట్రంలో ఉన్న క్వారీల్లో 25 శాతం ఈ వర్గానికి కేటాయించాలని ప్రభుత్వం దృష్టికి తీసుకొచ్చారు. వడ్డెర కార్పొరేషన్ కు అధిక నిధులు కేటాయించాలని ఎమ్మెల్యే సింధూర రెడ్డి ప్రభుత్వాన్ని కోరారు.

# వ్యక్తిగత, కమ్యూనిటీ మరుగుదొడ్ల వినియోగంపై అవగాహన కల్పించండి : జిల్లా కలెక్టర్ చేతన్

**పుట్టపర్తి, నవంబర్ 19 ప్రభాతవార్త**

వ్యక్తిగత, కమ్యూనిటీ మరుగుదొడ్ల వినియోగంపై ప్రజలకు అవగాహన కల్పించాలని జిల్లా కలెక్టర్ టీఎస్ చేతన్ సంబంధిత అధికారులను ఆదేశించారు. డిస్ట్రిక్ట్ వాటర్ శానిటేషన్ మిషన్ జిల్లా స్థాయి కమిటీ తొలి సమావేశం కమిటీ చైర్మన్, జిల్లా కలెక్టర్ అధ్యక్షతన మంగళవారం స్థానిక కలెక్టరేట్ లో జరిగింది. కమిటీ కన్వీనర్ గా ఆర్ డబ్ల్యు ఎస్ ఎస్ఈ, మరో 10 శాఖల జిల్లా అధికారులు కమిటీలో సభ్యులుగా ఉన్నట్లు కలెక్టర్ ప్రకటించారు. కొళాయి కనెక్షన్ లతో స్వచ్ఛమైన నీటిని ప్రతి ఇంటికి అందించడమే లక్ష్యమన్నారు. స్వచ్ఛభారత్ మిషన్ ద్వారా పారిశుధ్య కార్యక్రమాలు పక్కాగా జరిగేలా చూడాల్సిన బాధ్యత కమిటీదేనని కలెక్టర్ స్పష్టం చేశారు. ప్రతి ఇంటికి స్వచ్ఛమైన నీరు అందించడం, వ్యక్తిగత మరుగుదొడ్లు, సామాజిక మరుగుదొడ్ల నిర్మాణం పకడ్బందీగా అమలయ్యేలా చూడాలన్నారు. ప్రభుత్వ పాఠశాలలు, వసతి గృహాలు, రెసిడెన్షియల్, ఆశ్రమ పాఠశాలలు, ప్రభుత్వ కార్యాలయాలన్నింటిలోనూ సామాజిక మరుగుదొడ్ల నిర్మాణం చేపట్టాలన్నారు. కొత్త మరుగుదొడ్ల మంజూరు కోసం లబ్ధిదారులను గుర్తించేందుకు సర్వే వేగవంతం చేయాలన్నారు. పౌరులకు 9463 మంజూరు లేఖల పంపిణీని చేయాలని ఆదేశించారు మండలాల వారీగా త్వరితగతిన గ్రౌండ్ లెవల్ సర్వేను పంచాయతీ కార్యదర్శి ఆధ్వర్యంలో కార్యక్రమాలు చేపట్టాలని కొత్త మరుగుదొడ్ల నిర్మాణానికి దరఖాస్తుల కోసం కాల్ సెంటర్ ఏర్పాటు చేయాలని ఆర్డబ్ల్యూఎస్ ఎస్ఈని ఆదేశించారు. నవంబర్ 19 నుంచి డిసెంబర్ 5వరకు వ్యక్తిగత మరుగుదొడ్లు, సామాజిక మరుగుదొడ్లు పరిశుభ్రంగా ఉండేలా చర్యలు తీసుకోవాలన్నారు. పర్యవేక్షణకు సంబంధించి అవార్డులు ప్రదానం చేస్తామన్నారు. కార్యక్రమంలో ఆర్డబ్ల్యూఎస్ ఎస్ ఈ మల్లికార్జునప్ప, డి ఆర్డిఎ పీడీ నరసయ్య, డిపిఓ సమత, జలవనరుల శాఖ విజయ్ కుమార్ రెడ్డి, వ్యవసాయ అధికారి సుబ్బారావు, డీజీ డబ్ల్యూ ఓ, మల్లికార్జున్ రావు, డిఇఓ జి కృష్ణప్ప, డిఎం అండ్ హెచ్ ఓ డాక్టర్ మంజుల వాణి, సిడిపిఓ, గాయత్రి దేవి, డ్వామా ఏపీడి శివ శంకర్, టూరిజం అధికారి ప్రతాప్, సంబంధిత శాఖ అధికారులు పాల్గొన్నారు.





సమావేశంలో మాట్లాడుతున్న జిల్లా కలెక్టర్ చేతన్

# ప్రధాన మంత్రి సూర్య ఖర్ ముఫ్త్ బిజిలీ యోజనపై అవగాహన కల్పించండి : జిల్లా కలెక్టర్ టీఎస్ చేతన్



కార్యక్రమంలో మాట్లాడుతున్న కలెక్టర్ చేతన్

**పుట్టపర్తి, నవంబర్ 19 ప్రభాతవార్త**

ప్రధాన మంత్రి సూర్య ఖర్ ముఫ్త్ బిజిలీ యోజన పథకంపై ప్రజలకు విస్తృతంగా అవగాహన కార్యక్రమాలు నిర్వహించాలని జిల్లా కలెక్టర్ టీఎస్ చేతన్ పేర్కొన్నారు. మంగళవారం స్థానిక కలెక్టరేట్లోని కోర్టు హాలులో డి ఎల్ సి జిల్లా కలెక్టర్ టీఎస్ చేతన్ అధ్యక్షతన సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ కోటి కుటుంబాలకు సోలార్ ప్లాంట్ల ఏర్పాటు, 300 యూనిట్ల ఉచిత విద్యుత్ అందించడం ఈ పథకం ముఖ్య ఉద్దేశమన్నారు. గృహాలకు తగిన రూఫ్ టాప్ సోలార్ ప్లాంట్ కెపాసిటీ, సబ్సిడీ ద్వారా ప్రజలు రూ. 78 వేల వరకు సబ్సిడీ పొందవచ్చునని తెలిపారు. మోడల్ సోలార్ గ్రామం మార్గదర్శకాల ప్రకారం మోడల్ గ్రామ జాబితాను గుర్తించడానికి ఎన్ఆర్ఈడిసిఏపి అధికారులు, విద్యుత్ శాఖ అధికారులు కృషి చేయాలని పేర్కొన్నారు. జిల్లాలో అత్యంత చురుకైన ఎస్ హెచ్ జి గ్రూపులను గుర్తించేందుకు డిఆర్డిఎ పీడీ ఆధ్వర్యంలో కార్యక్రమాలు చేపట్టాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో డి ఆర్డిఎ పీడీ నరసయ్య, డిపిఓ సమత, ఎస్పీడీసీఎల్ ఇంజనీర్లు మోసెస్, శివ రామాంజనేయులు, చలపతి, ఎన్ఆర్ఈడీసిఏపి అధికారులు కిషోర్, వంశీకృష్ణ తదితరులు పాల్గొన్నారు.

# శానిటేషన్ పనులను పరిశీలించిన నగరపాలక సంస్థ కమిషనర్





**అనంతపురం కలెక్టరేట్, నవంబర్ 19 ప్రభాతవార్త**

అనంతపురం నగరపాలక పరిధిలో జరుగుతున్న శానిటేషన్ పనులను మంగళవారం నగరపాలక సంస్థ కమీషనర్ నాగరాజు పరిశీలించారు. అలాగే క్షేత్రస్థాయిలో జరుగుతున్న శానిటేషన్ పనులను కూడా పరిశీలించారు. మెరుగైన శానిటేషన్ సేవలు అందించాలని శానిటేష్న్ సెక్రటరీస్‌లను ఆదేశించారు. క్షేత్రస్థాయి పరిశీలనలో మున్సిపల్ హెల్త్ ఆఫీసర్ విష్ణుమూర్తి, ఫస్ట్ సర్కిల్ శానిటేషన్ ఇన్‌స్పెక్టర్, శానిటేషన్ సెక్రటరీస్, డిస్కవరీ అనంతపురం సంస్థ వ్యవస్థాపకులు అనిల్‌కుమార్ పాల్గొన్నారు.

పనులను పరిశీలిస్తున్న కమీషనర్ నాగరాజు

## చలి మొదలైంది...హాస్టల్ విద్యార్థులకు అందని దుప్పట్లు...!

నేటికీ ఎస్సీ హాస్టల్ విద్యార్థులకు ఇవ్వని వైనం - ఇక బీసీ హాస్టల్ విద్యార్థులకు ఒక దుప్పటి మాత్రమే పంపిణీ

- ఆయా సంక్షేమ శాఖల ఉన్నతాధికారుల నిర్లక్ష్యమే కారణం

4

## రుణాల మంజూరు లక్ష్యాలను పూర్తి చేయాలి

- జిల్లా అధికారులు, బ్యాంకర్లు సమన్వయంతో పనిచేయాలి - జిల్లా కలెక్టర్ డా.వినోద్‌కుమార్

## ప్రశాంతి నిలయంలో ఘనంగా మహిళా దినోత్సవ వేడుకలు

## ప్రతి ఒక్కరూ వికసిత్ భారతదేశం కోసం కృషి చేయాలి

# విద్యుత్ వినియోగదారులపై మరో భారం..!

- -వేగవంతంగా స్మార్ట్ మీటర్లు బిగించే ప్రక్రియ
- -ముందుగా రీచార్జ్ చేసుకుంటేనే విద్యుత్ వెలుగులు
- -వ్యాపార, వాణిజ్య సముదాయాల్లో మీటర్ల బిగింపు పూర్తి
- -ఆందోళన వ్యక్తం చేస్తున్న విద్యుత్ వినియోగదారులు





ఉరవకొండలో వాణిజ్య సముదాయానికి స్మార్ట్ మీటర్‌ను ఏర్పాటు చేస్తున్న దృశ్యం

**ఉరవకొండ, నవంబర్ 19 ప్రభాతవార్త**

విద్యుత్ వినియోగదారులపై మరో భారం పడనుంది. ఇప్పటికే పెరిగిన విద్యుత్, ట్రూ ఆఫ్ చార్జీల భారంతో ప్రజలు గగ్గోలు పెడుతుంటే స్మార్ట్ మీటర్లు రంగ ప్రవేశం చేయడంతో మూలిగే నక్కపై తాటికాయ పడ్డట్టు అవుతోంది విద్యుత్ వినియోగదారుల పరిస్థితి. స్మార్ట్ మీటర్లకు మొబైల్ రీచార్జు తరహాలో ముందుగానే (ప్రీ పెయిడ్) చేసుకోవాల్సి ఉండటంతో సామాన్య, మధ్యతరగతి ప్రజానీకం అసహనం వ్యక్తం చేస్తున్నారు. ఇప్పటికే ప్రభుత్వ కార్యాలయాలు, వ్యాపార, వాణిజ్య సయుదాయాలు, పరిశ్రమల్లో స్మార్ట్ మీటర్ల బిగింపు పూర్తికాగా మరో రెండు మూడు రోజుల్లో గృహాలు, వ్యవసాయ కనెక్షన్లకు మీటర్ల బిగింపు ప్రారంభమవుతోంది. ఒకవైపు కమూ ్యనిస్టు పార్టీలు స్మార్ట్ మీటర్లకు వ్యతిరేకంగా ఆందోళన కార్యక్రమాలు నిర్వహిస్తుండగా మరో వైపు మీటర్ల బిగింపు ప్రక్రియ దాదాపు పూర్తి కావస్తోంది.

**వివరాల్లోకి వెళితే...**

విద్యుత్ స్మార్ట్ మీటర్ల బిగింపు ప్రక్రియ వేగంగా జరుగుతోంది. ఈ ఏడాది చివరి నాటికి అన్ని రకాల కనెక్షన్లకు స్మార్ట్ మీటర్ల బిగింపు పూర్తి చేయాలని లక్ష్యంగా పెట్టుకున్నట్లు తెలుస్తోంది. ఉరవకొండ మండలంలో మొత్తం 22,988 విద్యుత్ కనెక్షన్లు ఉండగా అందులో 15,500 గృహ విద్యుత్ కనెక్షన్లు, 2,450 వ్యాపార, వాణిజ్య సముదాయాల కనెక్షన్లు, 140 చిన్నతరహా పరిశ్రమల కనెక్షన్లు, 480 ప్రభుత్వ కార్యాలయాల కనెక్షన్లు, 4,418 వ్యవసాయ కనెక్షన్లు ఉన్నాయి. ఇందులో భాగంగా ఇప్పటికే వ్యాపార, వాణిజ్య సదుదాయులు, పరిశ్రమలకు మీటర్ల బిగింపు పూర్తికాగా రెండు మూడు రోజుల్లో గృహాలకు మీటర్ల బిగింపు ప్రక్రియ మొదలు కానుండగా ఆపై వ్యవసాయ కనెక ్షన్లకు బిగించనున్నారు. మీటర్ల బిగింపు పూర్తి అయితే విద్యుత్ కోసం ఇకపై వినియోగదారులు మొబైల్ ఫోన్లు, డీటీహెచ్‌లకు రీచార్జ్ చేసుకున్న తరహాలో స్మార్ట్ మీటర్లను కూడా రీచార్జ్ చేసుకోవాల్సి ఉంటుంది. ఇదివరకు నెలకు ఒకసారి విద్యుత్ సిబ్బంది వచ్చి మీటర్ రీడింగ్ తీసి బిల్లు జారీ చేసి వెళ్లడం జరుగుతుండగా స్మార్ట్ మీటర్లు ఏర్పాటైతే ఆ ప్రక్రియకు చెక్ పడనుంది. అంతే కాకుండా విద్యుత్ సిబ్బంది బిల్లు తీసి ఇచ్చిన తరువాత బిల్లు మొత్తం చెల్లించడానికి వినియోగదారునికి లభించే 15 రోజుల సమయం, అపరాధ రుసుంతో చెల్లించే మరో 15 రోజుల వెసులుబాటు లేకుండా పోనుంది. మనం ప్రతినెలా ముందుగానే రీచార్జ్ చేసుకుంటే రీచార్జ్ చేసుకున్న మోతా ్తనికి సరిపడా అప్పటికి అమలులోవున్న యూనిట్ చార్జీల టారిఫ్‌కు అనుగుణంగా డబ్బులు కట్ కానున్నాయి. దీంతో వినియోగదారులు ఆందోళనకు గురవుతున్నారు. ప్రస్తుతం విద్యుత్ వినియోగం తరువాత బిల్లులు చెల్లించేవారమని సా ్మర్ట్ మీటర్లు ఏర్పాటైతే నెలనెలా ఇంటి సరుకులు కొనగోలు చేసుకోవడానికి తరహాలోనే ప్రతినెలా ముందుగానే కరెంటు కోసం కూడా డబ్బులు తీసిపెట్టుకోవాల్సి వస్తుందని వాపోతున్నారు. పైగా విద్యుత్ బిల్లులు కూడా రెట్టింపు అవుతాయని భయపడుతున్నారు.

**ఉరవకొండ మండలంలో విద్యుత్ కనెక్షన్ల వివరాలు:**

| | | |
|---|---|---|
| గృహ విద్యుత్ కనెక్షన్లు | : | 15,500 |
| వాణిజ్య కనెక్షన్లు | : | 2,450 |
| చిన్న పరిశ్రమల కనెక్షన్లు | : | 140 |
| ప్రభుత్వ కార్యాలయ కనెక్షన్లు | : | 480 |
| వ్యవసాయ కనెక్షన్లు | : | 4,418 |
| మొత్తం విద్యుత్ కనెక్షన్లు | : | 22,988 |

**స్మార్ట్ మీటర్లపై అవగాహన కల్పించకుండా బిగింపులు:**

స్మార్ట్ మీటర్లు బిగిస్తే విద్యుత్ బిల్లులు రెట్టింపు అవుతాయని ప్రజలపై మరింత భారం పడుతుందని రకరకాల ప్రచారం జరిగి విద్యుత్ వినియోగదారుల్లో గంధరగోల పరిస్థితులు నెలకొన్న క్రమంలో వారి సందేహాలను నివృత్తి చేయకుండా విద్యుత్‌శాఖ స్మార్ట్ మీటర్లను బిగింపును వేగవంతంగా పూర్తి చేయడం విమర్శలకు తావిస్తోంది. కొత్త వ్యవస్థలు, పరికరాలను తీసుకొస్తున్న తరుణంలో వాటిపై ప్రజలకు అవగాహన కల్పించాల్సిన బాధ్యతను విస్మరించడం ఏంటని పలువురు ప్రశ్నిస్తున్నారు.

# అనంతపురం జిల్లాను ఓడిఎఫ్ రహిత జిల్లాగా రూపొందించాలి

- నేటి నుండి డిసెంబర్ 10 వరకు జిల్లా వ్యాప్తంగా మన మరుగుదొడ్డి - మన గౌరవం - జిల్లా కలెక్టర్ డాక్టర్ వినోద్‌కుమార్







మాట్లాడుతున్న జిల్లా కలెక్టర్ వినోద్‌కుమార్, హాజరైన అధికారులు

**అనంతపురం కలెక్టరేట్, నవంబర్ 19 ప్రభాతవార్త**

అనంతపురం జిల్లాను ఓడిఎఫ్ రహిత జిల్లాగా రూపొందించాలని జిల్లా కలెక్టర్ డాక్టర్ వినోద్‌కుమార్ సంబంధిత అధికారులను ఆదేశించారు. మంగళవారం అనంతపురం నగరంలోని కలెక్టరేట్‌లోని మినీ కాన్ఫరెన్స్ హాల్‌లో గ్రామీణ నీటిపారుదల శాఖ, పంచాయతీ శాఖల ఆధ్వర్యంలో ప్రపంచ మరుగుదొడ్ల దినోత్సవం కార్యక్రమం సందర్భంగా జిల్లా నీరు, పారిశుధ్య కమిటీ సమీక్షా సమావేశాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు పారిశుధ్యం, పరిశుభ్రత అంశాలకు అధిక ప్రాధాన్యత ఇస్తున్నాయని ఇందులో భాగంగా నేటి నుండి డిసెంబర్ 10వతేదీ వరకు మన మరుగుదొడ్డి - మనగౌరవం నినాదంతో మరుగుదొడ్డి వాడుదాం ఆత్మగౌరవాన్ని కాపాడుకుందాం అని జిల్లాలో విస్తృతంగా అవగాహన కార్యక్రమాలను నిర్వహించాలన్నారు. జిల్లా వ్యాప్తంగా మరుగుదొడ్ల మరమ్మతుల కార్యాచరణను నిర్వహించడం వ్యక్తిగత, కమ్యూనిటీ మరుగుదొడ్లను సుందరీకరించడం అలగే పారిశుధ్య వీరులను గుర్తించి సన్మానించడం తదితర కార్యక్రమాలను అమలు చేయాలని అధికారులకు సూచించారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు మరుగుదొడ్ల నిర్మాణాలు ప్రోత్సహిస్తూ నిధులు విడుదల చేయడంతో పాటు ప్రజలందరూ మరుగుదొడ్లను ఉపయోగించుకునేలా అందరినీ బ. ా గ ్ సా ్ వ వ ఖ ల న ్ ౦ చేయడమైందన్నారు. వ్యక్తిగత మరుగుదొడ్లు లేని వారిని గుర్తించి వారందరికి వ్యక్తిగత మరుగుదొడ్లు మంజూరు చేయాలని జిల్లాలో ఇంకను వ్యక్తిగత లేదా సామూహిక మరుగుదొడ్లు వాడని వర్గాలు, ప్రాంతాలపై దృష్టి పెట్టి మరుగుదొడ్ల ప్రాముఖ్యతపై అవగాహన పెంచి ప్రతి ఒక్కరూ మరుగుదొడ్లు ఉపయోగించేలా చేయాలన్నారు. విద్యార్థులకు ఈ అంశంపై అవగాహన కల్పిస్తే ద్వారా వారి తల్లిదండ్రులు కూడా మరుగుదొడ్ల వాడకంపై అవగాహన పెంచుకుంటారని అలాగే ఐసిడిఎస్, వైద్యశాఖ, డిఆర్‌డిఎ, డ్వామా, డిఇఇ అధికారులు వారి పరిధిలో మరుగుదొడ్ల వాడకంపై విస్తృత అవగాహన కల్పించాలని అలాగే అధికారులకు గ్రామ, మండల, జిల్లా స్థాయి కార్యాలయాల్లో మరుగుదొడ్ల రిపేరు చేసుకుని నీటి సరఫరా వుండేటట్లు చూసి శుభ్రంగా వుండేలా చూసుకోవాలని మరుగుదొడ్లకు సంబంధించి మండల పరిధిలోని గుర్తించిన ప్రదేశాల నివేదికలు తయారు చేసుకోవాలని జల్ జీవన్‌మిషన్‌కు సంబంధించి బడ్జెట్ కేటాయించడం వెంటనే పనులను ప్రారంభించాలని అంగన్‌వాడి కేంద్రాల్లో అనుమతి పొందిన పనులను త్వరితగతిన పూర్తి చేయాలని కలెక్టర్ పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో ఆర్‌డబ్ల్యుఎస్ ఎస్ఇ సురేష్, డిపిఒ నాగరాజు, డిఎంహెచ్ఒ డాక్టర్ ఈబి.దేవి, ఐసిడిఎస్ పిడి శ్రీదేవి, డిఇఒ ప్రసాద్‌బాబు, డిఐపిఆర్ఓ గురుస్వామిశెట్టి, డిఆర్‌డిఎ, వివిధ శాఖల జిల్లా అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

# హౌస్ టు హౌస్ జియో కో ఆర్డినేట్ అప్‌డేట్‌కు ప్రజలు సహకరించాలి

- జిల్లా పంచాయతీ అధికారి టి.నాగరాజునాయుడు



టి.నాగరాజునాయుడు

**అనంతపురం కలెక్టరేట్, నవంబర్ 19 ప్రభాతవార్త**

జిల్లా కలెక్టర్ ఆదేశాల మేరకు అనంతపురం జిల్లా వ్యాప్తంగా రాష్ట్ర ప్రభుత్వం చేపడుతున్న హౌస్ టు హౌస్ జియో కో ఆర్డినేట్స్ అప్‌డేట్స్, ఎన్‌పిసిఐ బ్యాంకు అకౌంట్‌కు ఆధార్‌నెట్‌వర్క్ జత చేసి ఈకెవైసి చేయించుకోవడం సర్వేకు సంబంధించిన అంశమని జిల్లా పంచాయతీ అధికారి టి.నాగరాజునాయుడు ఒక ప్రకటనలో తెలిపారు. జిల్లాలోని ప్రజలు సహకరించాలని కోరారు. దీని ముఖ్యఉద్దేశ్యం భవిష్యత్తులో అనుకోని విపత్తులు ఏవైనా సంభవించినప్పుడు కేంద్రస్థాయిలో కానీ, రాష్ట్రస్థాయిలో గానీ నష్టపోయిన ప్రజలకు సహాయం చేయడం కోసం హౌస్ టు హౌస్ జియో కో ఆర్డినేట్స్ అప్‌డేట్ సర్వేను ప్రారంభించామన్నారు. ఇందులో జిల్లాలోని ప్రతి ఒక్క ఇంటి డోర్ నెంబర్ మరియు ఇంటి డోర్ ఫోటోను తీసి ఆ ఇంటి యొక్క లాటిట్యూడ్, లాంగిట్యూడ్స్ అప్‌డేట్ చేయడం జరుగుతుందని దీని ఆధారంగా ఆ ఇంటిలో ఎంత మంది నివాసం వుంటున్నారు ఆ ఇళ్లు ఏ ప్రాంతంలో ఎక్కడ వుంది అన్న అంశాన్ని జిపిఎస్ ద్వారా కనుక్కోవడానికి ఈ సర్వేను కండక్ట్ చేయడం జరుగుతోందన్నారు. ఎన్‌పిసిఐ లింక్ చేయించుకోవడం వల్ల డిబిటి (డైరెక్ట్ బెనిఫిట్ ట్రాన్స్ఫర్) ద్వారా నష్టపోయిన ప్రజలందరికి ప్రభుత్వం ద్వారా సహాయం చేయడానికి వీలవుతుందని ఆయన తెలియచేశారు.

02ATP27_02ATP27.qxd 19-11-2024 PM 10:40 Page 1



## టమోటా, మామిడికి వాతావరణ భీమా

బెలుగుప్ప, నవంబర్ 19 ప్రభాతవార్త



అధికారులతో మాట్లాడుతున్న ఉద్యాన శాఖ అధికారి

మండల కేంద్రంలో కళ్యాణదుర్గం ఉద్యాన శాఖ అధికారి కృష్ణ తేజ రబిలో వేసిన టమోటా, మామిడి పంటలకు వాతావరణ భీమా వర్తిస్తుందని, ప్రతి ఒక్క రైతు ఈ రెండు పంటలకు ఈ క్రాప్‌బుకింగ్ చేసుకోవాలని, టమోటా పంటకు ఎకరాకు 1600రూపాయలు, పంట నష్టపోయిన రైతులకు 32వేలు వర్తిస్తుందని, మామిడి పంటకు ఎకరాకు 1650 వాతావరణ భీమాచెల్లించిన నష్టపోతే ఎకరాకు 33 వేలు వర్తిస్తుందని మండలంలో పని చేసే అధికారులకు తెలియజేశారు. ఎస్సీ, ఎస్టీ రైతులకు 40 శాతం సబ్సిడితో ఉంటుందని ప్రతి ఒక్క రైతు సద్వినియోగం చేసుకోవాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో రైతులు అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

## బాదిత కుటుంబ సభ్యులకు ఆర్థిక సాయం

బ్రహ్మసముద్రం, నవంబర్ 19 ప్రభాతవార్త



ఆర్థిక సాయం అందజేస్తున్న దృశ్యం

మండలంలోని పోలేపల్లి గ్రామంలో హరిజన కుమార్ గత కొన్ని రోజుల క్రితం హార్ట్ ఎటాక్‌తో మరణించారు. ఈ విషయం తెలుసుకున్న కళ్యాణదుర్గం శాననసభ్యులు, అమిలినేని సురేంద్ర బాబు సూచనల మేరకు మండల కన్వీనర్ పాలబండ్ల శ్రీరాములు రూ.5వేలు, డీలర్ కురు మల్లికార్జున రూ.1000 వంట మంజు రూ.1000 మొత్తం రూ.7వేలు ఆర్థిక సాయం అందించారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎంపిపి మంజుల వన్నూరు స్వామి, క్లస్టర్-1 ఓబులేష్, క్లస్టర్-2 నాగరాజు, మాజీ సర్పంచు రామచంద్రప్ప, మాజీ ఎంపిటిసి ఆంజినేయులు, పోలేపల్లి టిడిపి నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## కర్ణాటక మద్యం తరలిస్తున్న ఇద్దరు వ్యక్తులు అరెస్టు

కంబదూరు, నవంబర్ 19 ప్రభాతవార్త



పట్టుకున్న మద్యాన్ని చూపుతున్న పోలీసులు

కంబదూరు ఎక్సైజ్‌పోలీస్‌స్టేషన్ పరిధిలోని కుందుర్పి మండలం కొలిమి పాళ్యం చెక్ పోస్ట్ వద్ద కర్ణాటక మద్యం తరలిస్తున్న ఇద్దరు వ్యక్తులను మంగళవారం అరెస్టు చేసినట్లు ఎన్‌ఫోర్స్‌మెంట్, ఎక్సైజ్ సిఐలు లక్ష్మి సుహాసిని, సునీల్‌కుమార్ మీడియాకు తెలిపారు. నింధితులు శివప్ప, బసవరాజు వద్ద నుంచి 288 కర్ణాటక మద్యం పాకెట్లను స్వాధీనం చేసుకుని రెండు ద్విచక్ర వాహనాలను సీజ్ చేసినట్లు వెల్లడించారు. దాడుల్లో సబ్‌ఇనస్పెక్టర్‌నరేష్, శ్రీనివాసులు, సిబ్బంది పాల్గొన్నారు.

## ప్రజాభిప్రాయం మేరకు బ్రిడ్జి పరిమాణం పెంచాలి

### సిపిఎం మండల కార్యదర్శి ఎన్ లోకేష్ డిమాండ్

డి. హిరేహాళ్, నవంబర్ 19 ప్రభాతవార్త:



విలేకర్లతో మాట్లాడుతున్న సిపిఎం మండల కార్యదర్శి ఎన్ లోకేష్

మండల కేంద్రంలో నేషనల్ హైవేకి సంబంధిచిన బ్రిడ్జి పరిణామాన్ని పెంచి నిర్మించిలంటూ కోరుకుంటున్న ప్రజాభిప్రాయాన్నికి అనుగుణంగా నేషనల్ హైవే కి సంబంధించిన బ్రిడ్జి పరిణామాన్ని పెంచేలా చర్యలు తీసుకోవాలని సిపిఎం మండల కార్యదర్శి ఎన్ లోకేష్ నేషనల్ హైవే అధికారులను డిమాండ్ చేశారు. ప్రధానంగా బళ్ళారి నుంచి బెంగళూరుకు వెళ్ళే భారీ వాహనాలు మండల కేంద్రం మీదూగా వెళ్ళవలసి వస్తోందని, అయితే ఈ నేషనల్ హైవేకూ సంబంధించి మండల కేంద్రంలో ఇరువైపులా వాహనాలు రాకపోకల కోసం నిర్మించడం వల్ల ఆ బ్రిడ్జీ క్రింద నుంచి మండల కేంద్రంలోకి భారీ వాహనాలు రావాలంటే తీవ్ర ఇబ్బందులు పడాల్సి వస్తుందని తెలిపారు. కావున బ్రిడ్జీను తక్కువ ఎత్తులో నిర్మించడం వల్ల వాహనాదారులు ఎదుర్కొనే సమస్యలను దృష్టిలో ఉంచుకొని తక్షణమే మండల కేంద్రంలో నిర్మిస్తున్న నేషనల్ హైవే బ్రిడ్జీ మండల కేంద్రంలోని ప్రజాభిప్రాయానికి అనుగుణంగా 60 అడుగులకు పెంచి బ్రిడ్జి నిర్మాణ పనులు చేపట్టే విధంగా స్థానిక అధాకారులు పాలకులు స్పందించి నేషనల్ హైవే అధికారులతో చర్చలు జరిపి ఈ బ్రిడ్జి ఎత్తులో నిర్మాణం చేపట్టే విధంగా చొరవ తీసుకోవాలని లేనిపక్షంలో ప్రజాభిప్రాయానికి వ్యతిరేకంగా నిర్మించే ఈ బ్రిడ్జీ నిర్మాణానికి వ్యతిరేకంగా స్థానిక ప్రజలను కలుపుకొని సిపిఎం ఆధ్వర్యంలో బ్రిడ్జి పరిణామం పెంచేవరకు పోరాటాలను నిర్వహిస్తామని హెచ్చరించారు.

## సీజనల్ వ్యాధులు ప్రభల కుండా ముందస్తు జాగ్రత్తలు పాటించండి.

గుమ్మఘట్ట, నవంబర్ 19 ప్రభాతవార్త:



అవగాహన కల్పిస్తున్న మలేరియా సబ్ యూనిట్ అధికారి నాగేంద్రప్రసాద్

సీజనల్ వ్యాధులైన మలేరియా, డెంగ్యూ వంటివి ప్రభల కుండా ముందస్తు జాగ్రత్తలు తీసుకోవాలని, ప్రతి శుక్రవారం అందరూ డ్రైడే పాటించాలని, ఇంటి పరసరాలు శుభ్రంగా ఉంచుకోవాలని గుమ్మఘట్ట వైద్యాధికారి డాక్టర్ రమేష్, మలేరియా సబ్ యూనిట్ అధికారి సి.నాగేంద్రప్రసాద్ తెలియజేశారు. మంగళవారం గుమ్మఘట్ట ప్రాథవమిక ఆరోగ్య కేంద్రం పరిధిలోని రంగసముద్రం గ్రామంలో దోమల నివారణకు పిరిత్రంను పిచికారి చేయించడం జరిగిందని, డెంగ్యూ పై అవగాహన ర్యాలీ, దోమలు పుట్టకుండా, కుట్టకుండా తీసుకోవాల్సిన జాగ్రత్తలపై ప్రజలకు అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ వారానికి ఒకసారి నీటి నిల్వలను పారబోసి పొడిబట్టతో తుడిచి ఆరబెట్టుకోవాలని, నీటి నిల్వలపై మూతలు ఉంచుకోవాలని సూచించారు. ఇంటి ముందు నీటి గుంటలలో వేస్ట్ అయిల్ వేసుకోవాలని, డ్రైయినేజీ కాల్వలో నిరంతరం నీరు పారె విధంగా ఎటువంటి అడ్డంకులు లేకుండా చూసుకోవాలని సూచించారు. ఇంటిలోకి దోమలు ప్రవేశించకుండా కిటికిలకు మెష్‌లు బిగించుకోవాలని, దోమతెరలు వాడాలని సూచించారు. ఈ కార్యక్రమంలో సిహెచ్ఓ మురళీధర్, ఎఎన్ఎం టి.భారతి, ఎంఎల్‌హెచ్‌పి అంజలి మరియు ఆషా కార్యకర్తలు పాల్గొన్నారు.

## నేడు ఛైర్మన్ గా బలరాంరెడ్డి బాధ్యతల స్వీకరణ

హిందూపురం నవంబర్ 19 ప్రభాతవార్త

వార్త ప్రభావం

హిందూపురం మున్సిపల్ తాత్కాలిక ఛైర్మన్ గా ఎం. బలరాంరెడ్డి బుధవారం బాధ్యతలు స్వీకరించనున్నారు. మున్సిపల్ ఛైర్మన్ పోస్ట్ ఖాళీగా ఉండి 90 రోజులు పూర్తి కాగా, వైయస్సార్ కాంగ్రెస్ పార్టీకి చెందిన వైస్ ఛైర్మన్ బలరాంరెడ్డిని తాత్కాలిక ఛైర్మన్ గా నియమిస్తూ డిఎంఎ ఆదేశాలు ఇచ్చినప్పటికీ వీటిని అమలు చేయాల్సిన హిందూపురం మున్సిపల్ కమిషనర్ నిర్లక్ష్యం వహించడంతో స్థానిక సంస్థలఅధికారాల చట్టం కూడా ఉల్లంఘన జరిగింది. ఈ ఉదంతం పై వార్త దిన పత్రిక లో ఖడిఎంఎ ఆదేశాలు బేఖాతర్‌ఖ శీర్షికన మంగళవారం ప్రధానంగా వార్త ప్రచురితమైంది. దీనిపై ఆ శాఖ ఉన్నతాధికారులు స్పందించి వెంటనే తగిన చర్యలు తీసుకోవాలని ఆదేశాలు జారీ చేశారు. దీంతో స్థానిక మున్సిపల్ కమిషనర్ శ్రీనివాసులు మంగళవారం బలరాంరెడ్డి వద్దకు వెళ్లి సమావేశమై ఛైర్మన్ గా బాధ్యతలు స్వీకరించాలని ఆహ్వానించారు. బుధవారం ఉదయం 9:30 గంటలకు మున్సిపల్ ఛైర్మన్ ఛాంబర్ లో ఆయన బాధ్యతలు తీసుకోనున్నట్లు వైఎస్ఆర్సిపి కౌన్సిలర్లు వెల్లడించారు.

## గంజాయి ముఠా సభ్యులు అరెస్ట్

-1.8 కిలోల గంంజాయి స్వాధీనం

-గంజాయి విక్రయదారులపై ఉక్కుపాదం

లేపాక్షి, నవంబర్ 19 ప్రభాతవార్త



గంజాయి విక్రేతల వివరాలు వెల్లడిస్తున్న దృశ్యం

మండలంలోని మల్లిరెడ్డివల్లి గ్రామ శివారులో నీమజాలిచెట్ల పొదల మధ్యన గంజాయి అమ్ముతున్నారన్న సమాచారంతో లేపాక్షి ఎస్ఐ నరేంద్ర, హిందూపురం ఒన్‌టౌన్ ఎస్ఐ శ్రీధర్‌ల ఆధ్వర్యంలో పోలీసు సిబ్బంది వలపన్ని గంజాయి ముఠా సభ్యులను అరెస్ట్ చేశారు. మంగళవారం రూరల్ పోలీసుస్టేషన్‌లో సిఐలు జనార్ధన్, ఆంజనేయులు, వన్‌టౌన్ ఎస్ఐ శ్రీధర్ నిర్వహించిన విలేకరుల సమావేశంలో గంజాయి ముఠా సభ్యుల వివరాలు వెల్లడించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మల్లిరెడ్డిపల్లి సమీపంలోని శివారు ప్రాంతంలో నిర్మానుష్య ప్రదేశంలో అక్రమంగా సయ్యద్‌బర్కత్‌అలీ, వంశీకృష్ణ, ఉదయ్‌కిరణ్, సయ్యద్‌అమీర్, పూరింటి తిమ్మప్ప, సైఫుల్లఖాన్‌లు గంజాయి అమ్ముతున్నారన్న సమాచారంతో ఎస్ఐలు నరేంద్ర, శ్రీధర్‌లు తమ సిబ్బందితో దాడులు జరిపి ఆరు మందిని అరెస్ట్ చేసినట్లు తెలిపారు. వారి నుంటి 1.8 కిలోల గంజాయిని స్వాధీనం చేసుకుని విక్రయదారులను లేపాక్షి పోలీసుస్టేషన్‌కు తరలించడం జరిగిందన్నారు. ఇకపై గంజాయి తదితర మత్తు పదార్థాలను ఎవరైనా ఎవరైనా విక్రయిస్తే కఠిన చర్యలు తీసుకోవడం జరుగుతుందని డిఎస్‌పి మహేష్ తెలిపారు. గంజాయి విక్రేతలను అరెస్ట్ చేసిన వారిలో లేపాక్షి పోలీసు హెడ్‌కానిస్టేబుల్ లక్ష్మీపతి, గంగాధర్, వెంకటరాముడు, పోలీసులు చంద్రమోహన్, నరసింహమూర్తి, వెంకటేశ్వర్లు, రంగ, మహేష్, తదితరులు వున్నారు.

## ప్రెస్‌క్లబ్ నిర్మాణానికి సహకరిస్తా

-టిడిపి నాయకుడు సదాశివారెడ్డి

లేపాక్షి, నవంబర్ 19 ప్రభాతవార్త



సదాశివారెడ్డిని సన్మానిస్తున్న దృశ్యం

లేపాక్షి పంచాయతీ కార్యాలయం ఆవరణలో నిర్మిస్తున్న దుర్గాదేవి ప్రెస్‌క్లబ్ నిర్మాణానికి పూర్తిస్థాయిలో సహకరిస్తానని కంచిసముద్రం టిడిపి సీనియర్ నాయకుడు సదాశివారెడ్డి పేర్కొన్నారు. తనవంతు సహాయంగా 25 వేల రూపాయలను కమిటీ సభ్యులకు అందచేశారు. అనంతరం సీనియర్ జర్నలిస్టు రాంప్రసాద్ సదాశివారెడ్డిని ఘనంగా సన్మానించి కృతజ్ఞతలు తెలిపారు.

## పురుగుల మందు తాగి పోస్టుమాస్టర్ ఆత్మహత్య

కళ్యాణదుర్గం టౌన్, నవంబర్ 19 ప్రభాతవార్త:



చాకలి రామాంజినేయులు ఫైల్‌ఫోటో

పురుగుల మందు తాగి పోస్టుమాస్టర్ చాకలి రామాంజినేయులు ఆత్మహత్య చేసుకున్న సంఘటన కళ్యాణదుర్గం మండలం హులికల్లు కొండలో చోటు చేసుకుంది. మూడు రోజుల క్రితం పట్టణ పోలీస్‌స్టేషన్లో కుటుంబ సభ్యులు మిస్సింగ్ కేసుగా ఫిర్యాదు చేశారు. ఘటనపై దర్యాప్తు చేపట్టినట్లు పోలీసులు తెలిపారు. పని ఒత్తిడికి తట్టుకోలేకే ఆత్మహత్య చేసుకున్నట్లు కుటుంబ సభ్యులు వెల్లడించారు.

## ప్రజారోగ్య పరిరక్షణ ప్రజల చేతుల్లోనే

రాయదుర్గం, నవంబర్ 19 ప్రభాతవార్త:



అవగాహన కల్పిస్తున్న ఆరోగ్య విద్యా నిపుణులు లక్ష్మీనారాయణ

ప్రజారోగ్య పరిరక్షణ ప్రజల చేతుల్లోనే ఉందని ఆరోగ్య విద్యా నిపుణులు కెంచే లక్ష్మినారాయణ పేర్కొన్నారు. మంగళవారం పట్టణంలోని కొల్లాప్పురం వార్డులో ప్రజలకు ఆరోగ్య చైతన్య అవగాహన శిబిరం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రజలు ఆరోగ్య అవగాహనతో తమ జీవనశైలి మార్పు కంటే 90శాతం అంటు రోగాలను నిర్మూలించవచ్చని చెప్పారు. ఈగలు, దోమలు, ప్రజారోగ్యానికి ప్రదాన శత్రువులని, వాటిని నియంత్రించడం ద్వారా ప్రజారోగ్యం అభివృద్ధి చెందుతుందని చెప్పారు. బహిరంగ మలవిసర్జన, సామాజిక దురాచారమని, పెద్దలు మరుగుదొడ్లు వాడుతున్నప్పటికి చిన్న పిల్లలు ఇంకాబహిరంగమలవిసర్జనకు పాల్పడుతున్నారని, దీనికి తల్లిదండ్రులు బాధ్యలని చెప్పారు. ఆడపిల్లలను బాలురుతో సమానంగా చూడడం ద్వారా సమసమాజం సాధ్యమవుతుందని, లింగ నిర్ధారణ చట్టరీత్య నేరమని తెలిపారు. నీటిని మరగ కాచి చల్లార్చి త్రాగడం ద్వారా నీటి ద్వారా వచ్చే రోగాలని నిర్మూలించవచ్చన్నారు. ఈ కార్యక్రమంలో ఆరోగ్య పరీరక్షకులు శాంతకుమారి, లక్ష్మి,సచివాలయ ఆరోగ్యసిబ్బంది పాల్గొన్నారు.

## ఉద్యోగాలు ఇప్పిస్తామని మోసం చేసిన కేసులో ముగ్గురు అరెస్ట్

**గుత్తి, నవంబర్ 19 ప్రభాతవార్త :** ప్రభుత్వ ఉద్యోగాలు ఇప్పిస్తామని నమ్మబలికి లక్షలాది రూపాయలు దండుకున్న నిందితులను అరెస్ట్ చేసినట్లు మంగళవారం సిఐ వెంకటేశ్వర్లు తెలిపారు. వివరాలు ఇలా వున్నాయి. పట్టణానికి చెందిన కావుల నిఖిల్‌తో పాటు మరికొందరి వద్ద ఉద్యోగాలు ఇప్పిస్తామని నమ్మబలికి దాదాపు 15 లక్షల రూపాయలను నిందితులు వసూలు చేసి మోసానికి పాల్పడ్డారని సిఐ వివరించారు. ఈ సంఘటనలో నిందితులైన కర్నూల్‌కు చెందిన పెద్దిశెట్టి మేరీ సునీత, అన్నమయ్య జిల్లా గుర్రంకొండ మండలం ఎల్లంపల్లి గ్రామానికి చెందిన గుర్రం ప్రసాద్‌రెడ్డి, అదే జిల్లా తంబళ్లపల్లె మండలం కుక్కరాజుపల్లి గ్రామానికి చెందిన గౌస్‌పీర్‌సాహెబ్‌లను అరెస్ట్ చేసినట్లు సిఐ తెలిపారు. నిందితులను కోర్టుకు హాజరుపర్చగా రిమాండ్‌కు ఆదేశించారని ఆయన తెలిపారు.

## ప్రభుత్వ ఉపాధ్యాయురాలికి డాక్టరేట్

లేపాక్షి, నవంబర్ 19 ప్రభాతవార్త



డాక్టరేట్ పొందిన ఉపాధ్యాయురాలు శోభారాణి

లేపాక్షి మండలం పులమతి జెడ్‌పి పాఠశాలలో ఉపాధ్యాయురాలిగా విధులు నిర్వహిస్తున్న శోభారాణికి డాక్టరేట్ లభించింది. శ్రీపద్మావతి మహిళా విశ్వవిద్యాలయం తిరుపతి నుండి వృక్ష శాస్త్రం విభాగంలో డాక్టరేట్ లభించినట్లు ప్రొఫెసర్ పి.సుజాతమ్మ, ఎస్ఎస్‌బిఎన్ డిగ్రీ కళాశాల అనంతపురం ప్రిన్సిపాల్ డాక్టర్ ప్రభాకర్‌రాజు పర్యవేక్షణలో "ట్యాక్సానమిక్ ఇన్వెస్టిగేషన్స్ ఆన్ ఫ్రెష్ వాటర్ ఆల్గే ఇన్ కర్నూల్ డిస్ట్రిక్ట్" అనే అంశంపై పరిశోధన చేసి ప్రచురించిన పరిశోధక గ్రంథానికి గాను పిహెచ్‌డి లభించినట్లు పర్యవేక్షకులు, ప్రొఫెసర్ పి.సుజాతమ్మ తెలియచేశారు. పరిశోధనలో భాగంగా ఐదు పరిశోధక వ్యాసాలు ప్రముఖ జాతీయ, అంతర్జాతీయ జర్నల్స్‌లో ప్రచురించబడినవని తెలియచేశారు.

## లేపాక్షిలో టిడిపి సభ్యత్వ నమోదు

లేపాక్షి, నవంబర్ 19 ప్రభాతవార్త



టిడిపి సభ్యత్వ నమోదు చేయిస్తున్న దృశ్యం

మండల కేంద్రమైన లేపాక్షిలో టిడిపి మండల కన్వీనర్ జయప్ప ఆధ్వర్యంలో తెలుగుదేశం పార్టీ సభ్యత్వ నమోదు కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా నాయకులు తెలుగుదేశం పార్టీ సభ్యత్వ నమోదు చేయించారు. ఈ సందర్భంగా మండల కన్వీనర్ జయప్ప మాట్లాడుతూ తెలుగుదేశం పార్టీ సభ్యత్వ నమోదు కార్యక్రమానికి విశేష స్పందన లభిస్తోందన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎంపిపి ఆనంద్‌కుమార్, సీనియర్ నాయకులు సూర్యప్రకాష్, డిష్ మంజు, తెలుగుదేశం పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## టిడిపి సభ్యత్వ నమోదుతో కార్యకర్తలకు రూ.5లక్షల ప్రమాదబీమా

- గోరంట్ల జామియా మసీదు ప్రాంతంలో జోరుగా టిడిపి సభ్యత్వ నమోదు కార్యక్రమం

గోరంట్ల, నవంబర్ 19 పభాతవార్త



సభ్యత్వ నమోదు కార్యక్రమంలో పార్టీ శ్రేణులు

ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు నాయకులు, కార్యకర్తల బాగుకోసం నూతనంగా చేపడుతున్న సభ్యత్వ నమోదుతో 5 లక్షల వరకు ప్రమాద బీమా సౌకర్యం కల్పించి టిడిపి సభ్యత్వ నమోదుతో నాయకులు, కార్యకర్తలకు అండగా ప్రతిష్టాత్మకంగా అమలు చేస్తున్నట్లు తెలుగుదేశం పార్టీ పార్లమెంట్ మైనార్టీ సెల్ కార్యదర్శి షేక్‌అజంతుల్లా తెలిపారు. రాష్ట్ర బిసి సంక్షేమ, చేనేతజౌళిశాఖామంత్రి ఎస్.సవితమ్మ ఆదేశాల మేరకు గోరంట్ల పట్టణంలోని 4వవార్డులో గత జామియా మసీదు వీధి, తదితర ప్రాంతాల్లో ఎఫ్‌పి షాపు డీలర్ షేక్‌అజంతుల్లా ఆధ్వర్యంలో టిడిపి సభ్యత్వ నమోదు కార్యక్రమాన్ని జోరుగా నిర్వహించారు. ఈ సందర్భంగా టిడిపి సభ్యత్వ నమోదు కార్యక్రమంలో ప్రతి ఒక్కరూ భాగస్వాములై సద్వినియోగం చేసుకోవాలన్నారు. టిడిపిసభ్యత్వ నమోదువల్ల ప్రభుత్వసంక్షేమ పథకాలతోపాటు ప్రమాదబీమా తదితర ప్రయోజనాలగురించి నాయకులు, కార్యకర్తలకు అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో టిడిపి మైనార్టీ నాయకులు దేశ్‌ముఖ్ సలీంబాష, మహబూబ్‌ఖాన్, ఏటిఎస్ చాంద్‌బాష, కె.అన్వర్‌సాబ్, నూర్‌బాష, దస్తగిరిసాబ్, చోటుతో పాటు టిడిపి నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## పంకా పరువు తీస్తున్నారని.. ఆ ముగ్గురిపై కొరడా

-గోరంట్ల నేతలు గ్రూపుల పేరుతో..అధిష్టాన నిర్ణయాన్ని దిక్కరించారని అధిష్టానం నిర్ణయం

-గోరంట్ల మండలంలో బుల్లెట్‌బాబు, కలగేరి శంకర్‌రెడ్డి, నాగేనాయక్‌ను సస్పెండ్ చేసినట్లు వెల్లడి

గోరంట్ల, నవంబర్ 19 ప్రభాతవార్త



సస్పెండ్‌కు గురైన నేతలు

వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీలో కొనసాగుతూ అధిష్టానం ఆదేశాలను దిక్కరిస్తూ అధిష్టానం నియమించిన వ్యక్తులను వ్యతిరేకిస్తూ కార్యకలాపాలు సాగిస్తున్నారని ఆగ్రహించిన అధిష్టానం గోరంట్ల మండలంలోని ముగ్గురు పార్టీ నాయకులను పార్టీ నుండి సస్పెండ్ చేసినట్లు మండల కన్వీనర్ వీరనారాయణరెడ్డి, పట్టణ కన్వీనర్ మేదర శంకరలు ఓ ప్రకటనలో తెలిపారు. వారు తెలిపిన వివరాలు ఇలా వున్నాయి. గోరంట్ల మండలంలోని వైసిపి నాయకులు గోరంట్ల మేజర్ పంచాయతీ సర్పంచు సరోజాబాయి భర్త నాగేనాయక్, మాజీ సింగిల్‌విండో అధ్యక్షులు శంకర్‌రెడ్డి, ఉపసర్పంచు బుల్లెట్‌బాబులను స్థానిక నియోజకవర్గం ఇన్‌చార్జ్ మాజీమంత్రి ఉషశ్రీచరణ్ సూచన మేరకు సోమవారం రాత్రి ఆ ముగ్గురిన సస్పెండ్ చేసినట్లు కేంద్ర కార్యాలయం నుండి ఆదేశాలు జారీ అయినట్లు వారు తెలిపారు.

**బహిష్కరణ నేతల మీటింగ్‌కు పార్టీ శ్రేణులు వెళ్లకండి :**

వైసిపి నుండి బహిష్కరణకు గురైన గోరంట్ల మండల నేతలు గోరంట్ల పట్టణంలోని ఎస్ఎల్‌వి ఫంక్షన్‌హాల్‌లో బుధవారం ప్రత్యేక సమావేశాన్ని ఏర్పాటు చేస్తున్నారని సోషల్ మీడియాలో పిలుపునిచ్చారు. అయితే ఆ మీటింగ్‌కు వైసిపి శ్రేణులు, సర్పంచులు, ఎంపిటిసిలు, అనుబంధ సంఘాల నాయకులు ఎవరూ హాజరు కాకూడదని, అధిష్టానం నిర్ణయం మేరకు పార్టీ కార్యకలాపాలు వుంటాయని వారు పిలుపునిచ్చారు.

## ఏబివిపి ఆధ్వర్యంలో ఝాన్సీలక్ష్మీబాయి జయంతి వేడుకలు

గుంతకల్లు, నవంబర్ 19 ప్రభాతవార్త



శోభాయాత్ర నిర్వహిస్తున్న దృశ్యం

అఖిల భారతీయ విద్యార్థి పరిషత్ (ఏబివిపి) ఆధ్వర్యంలో మంగళవారం ఝాన్సీ లక్ష్మీబాయి జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా వందలాది మంది విద్యార్థులతో శోభాయాత్ర నిర్వహించారు. గుంతకల్లు భాగ్ కన్వీనర్ శివరాజ్ మాట్లాడుతూ ఝాన్సీ లక్ష్మీబాయి గుర్రపుస్వారీ, విలువిద్య, కత్తిసాములో ఆరితేరిన మహిళ అని పేర్కొన్నారు. ఈ కార్యక్ర మంలో కళ్యాణ్, రవితేజ, బన్ని, మన్సూర్, తదితరులు పాల్గొన్నారు.

## ఏపీ ఫుట్‌బాల్ జట్టును అభినందించిన జిల్లా అధ్యక్షుడు

హిందూపురం టౌన్ , నవంబర్ 19 ప్రభాతవార్త



క్రీడాకారులతో అనిల్ కుమార్

అనంతపురంలోని ఆర్డిటి స్టేడియంలో ఆంధ్రప్రదేశ్ తమిళనాడు రాష్ట్రాల మధ్య జరుగుతున్న సంతోష్ ఫుట్బాల్ ట్రోఫీ టోర్నీ పోటీల కార్యక్రమానికి సత్యసాయి జిల్లా ఫుట్బాల్ సంఘం అధ్యక్షుడు జె.వి అనిల్ కుమార్ మంగళవారం ముఖ్య అతిథిగా హాజరయ్యారు ఈ సందర్భంగా ఆంధ్రప్రదేశ్ క్రీడాకారులను ఆయన అభినందించారు అనంతరం ఆయన క్రీడాకారులతో పరిచయం చేసుకున్నారు క్రీడాకారులు జిల్లా, రాష్ట్రానికి మంచి పేరు తీసుకువచ్చే విధంగా పోటీలలో ప్రతిభ కనబరచాలని ఆకాంక్షించారు.

## అపార్‌పై అవగాహన సదస్సు

చిలమత్తూరు, నవంబర్ 19 ప్రభాతవార్త



అవగాహన సదస్సు నిర్వహిస్తున్న దృశ్యం

మండల కేంద్రంలోని ప్రభుత్వ జూనియర్ కళాశాలలో మంగళవారం అపార్‌పై కో ఆర్డినేషన్ మీటింగ్‌ను డిఐఇఒ రఘునాథరెడ్డి ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ కార్యక్రమంలో చిలమత్తూరు. లేపాక్షి, టేకులోడు, గోరంట్ల, అమడగూరు మండలాలకు చెందిన కెజిబివి, జూనియర్ కళాశాలల ప్రిన్సిపాళ్లు, కంప్యూటర్ టెక్నీషియన్లు, తదితరులు పాల్గొన్నారు.

## ప్రమాదం జరిగే వరకు కరెంటు అధికారులు పట్టించుకోరా



ప్రమాదానికి చేరువలో ఉన్న కరెంట్ స్తంభం వైర్లు

కుందుర్పి, నవంబర్ 19 ప్రభాతవార్త

మండల కేంద్రంలో కళ్యాణదుర్గం రోడ్డు మెయిన్ రోడ్డు సమీపంలో అమర్చబడిన కరెంట్ డిపికి మొక్కులు పెరిగి కరెంట్ డిపి షార్ట్ సర్కూట్ అయ్యే ప్రమాదం పొంచి ఉంది. అంతేకాకుండా పశువులు గొర్రెలు ఈ ప్రమాదానికి గురయ్యే అవకాశం లేకపోలేదు కావున వెంటనే కరెంటు సంబంధిత అధికారులు పరిశీలించి వెంటనే పరిష్కారం చేయాలని రైతులు, ప్రజలు కోరుతున్నారు.

## సిపిఐ రాష్ట్ర మహిళా సమాఖ్య అధ్యక్షురాలు శకుంతలమ్మ మరణం తీరని లోటు

- సిపిఐ రాష్ట్ర కార్యదర్శి రామకృష్ణ ప్రగాఢ సంతాపం

కళ్యాణదుర్గం, నవంబర్ 19 ప్రభాతవార్త :

సిపిఐ నేత, అనంతపురం జిల్లా మహిళా సమాఖ్య నాయకురాలు శకుంతలమ్మ మరణం భారత కమ్యూనిస్టు పార్టీకి తీరనిలోటని సిపిఐ రాష్ట్ర కార్యదర్శి రామకృష్ణ పేర్కొన్నారు. ఈ సందర్భంగా ఆయన ప్రకటన విడుదల చేస్తూ అనంతపురం జిల్లాలో కమ్యూనిస్టు పార్టీ, మహిళా సమాఖ్య నాయకురాలుగా శకుంతలమ్మ అలుపెరుగని పోరాటాలు చేశారని, నమ్మిన సిద్ధాంతం కోసం తుదివరకు నిలిచిన శకుంతలమ్మ సేవలు నేటి తరానికి స్పూర్తిదాయకమన్నారు. ఆమె పార్థవదేహాన్ని మెడికల్ కాలేజీకి ఇవ్వాలని కుటుంబ సభ్యులు నిర్ణయించడం అభినందనీయమన్నారు. బతికున్నంత కాలం సమాజ సేవ కోసం కృషి చేసిన శకుంతలమ్మ మరణానంతరం కూడా సమాజానికి ఉపయోగపడటం ఆదర్శనీయమన్నారు. శకుంతలమ్మ మరణం పట్ల సిపిఐ రాష్ట్ర సమితి తరపున ప్రగాఢ సంతాపాన్ని, కుటుంబ సభ్యులకు సానుభూతి తెలియజేస్తున్నట్లు తెలిపారు. ఈ సందర్భంగా కళ్యాణ్ దుర్గం సిపిఐ జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు గోపాల్ సీనియర్ సిపిఐ నాయకుడు సంజీవప్ప మహదేవ నాగరాజు నాయక్ తదితరులు శకుంతల మమల్ని పట్ల ప్రగాఢ సంతపాన్ని సానుభూతిని ప్రకటించారు.

## 20వేల మందికి ఉద్యోగ అవకాశాల లక్ష్యమే మెగా జాబ్ మేళా

- కళ్యాణదుర్గం ఎమ్మెల్యే సురేంద్రబాబు

కళ్యాణదుర్గం, నవంబర్ 19 ప్రభాతవార్త



అమిలినేని సురేంద్రబాబు

కళ్యాణదుర్గం నియోజకవర్గం అత్యంత వెనుకబడిన ప్రాంతమని ఈ ప్రాంతంలో తీవ్ర కరువు పరిస్థితుల దృష్ట్యా రైతులు రైతు కూలీలు పట్టణాలకు వలస వెళుతున్నారని ఈ నేపథ్యంలో నిరుద్యోగ యువతకు ఉపాధి ఉద్యోగ అవకాశాలు కల్పించడమే లక్ష్యంగా మెగా జాబ్ మేళా కార్యక్రమానికి రూపకల్పన చేసినట్లు స్థానిక ఎమ్మెల్యే అమిలినేని సురేంద్రబాబు ఒక ప్రకటనలో తెలిపారు. డిసెంబర్ 1314 తేదీలలో సుమారు 200 కంపెనీలను ఆహ్వానించి 20 వేల మందికి ఉపాధి, ఉద్యోగ అవకాశాలు కల్పించాలని సంకల్పించినట్లు తెలిపారు. ఈ జాబ్ మేళా కార్యక్రమంలో ఐదవ తరగతి నుండి బీటెక్ వరకు చదువుకున్న నిరుద్యోగ యువతీ యువకులకు ఉద్యోగ అవకాశాలు కల్పిస్తున్నామని తెలిపారు. ఆసక్తిగల అభ్యర్థులు ఆన్లైన్లో దరఖాస్తు చేసుకోవాలని అలా సాధ్యం కాని వారు తెలుగుదేశం పార్టీ ప్రజా వేదిక వద్ద వివరాలను అందజేసి నమోదు చేసుకోవాలని విజ్ఞప్తి చేశారు.

## జాతీయ స్థాయి హాకీ పోటీలకు చిగిచర్ల పాఠశాల విద్యార్థి

ధర్మవరం రూరల్, నవంబర్ 19 ప్రభాతవార్త



విద్యార్థిని అభినందిస్తున్న దృశ్యం

మండల పరిధిలోని చిగిచెర్ల ఉన్నత పాఠశాలలో 10వ తరగతి చదువుతున్న యామిని జాతీయ స్థాయి హాకీ పోటీలకు ఎంపిక కావడం జరిగిందని పాఠశాల హెడ్మాస్టర్ తిమ్మారెడ్డి, పాఠశాల ఫిజికల్ డైరెక్టర్ ప్రతాప్‌రెడ్డి తెలిపారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ.. నవంబర్ 3 నుంచి 5వరకు నెల్లూరులో జరిగిన రాష్ట్రస్థాయి పోటీలలో అత్యుత్తమ ప్రతిభ కనబరిచి, ఉమ్మడి అనంతపురం జిల్లా జట్టు ద్వితీయ స్థానం సాధించడంలో కీలక పాత్ర పోషించి, రైట్‌వన్‌లో ఆడి టాప్ గోల్‌స్కోరర్‌గా నిలిచి రాష్ట్ర సెలెటర్ల దృష్టిని ఆకర్షించి అండర్ 17 ఆంధ్రప్రదేశ్ హాకీ జట్టుకు జాతీయ స్థాయి హాకీ పోటీలలో ప్రాతినిధ్యం వహించే అవకాశం పొందడం జరిగిందన్నారు. జాతీయ స్థాయి పోటీలు నవంబర్ 22 నుంచి 27 వరకు హర్యానాలో జరుగుతాయి అని తెలిపారు. యామిని 6వ తరగతి నుంచే ప్రతిరోజు హాకీ సాధన చేస్తూ హాకీలో అని మెలుకువలు నేర్చుకొని, గత సంవత్సరం కూడా అండర్ 14 స్కూల్ గేమ్స్ హాకీ పోటీలలో కూడా జిల్లా జట్టుకు ప్రాతినిధ్యం వహించిందన్నారు. జాతీయ స్థాయి పోటీలకు ఎంపికైన యామినిని పాఠశాల హెడ్ మాస్టర్, ఫిజికల్ డైరెక్టర్, ఉపాధ్యాయుల, గ్రామస్తులు, తల్లిదండ్రులు, పాఠశాలకమిటీ వారు అభినందన శుభాకాంక్షలు తెలియజేశారు.

# టిడిపిని మరింత బలోపేతం చేయడమే మా లక్ష్యం
## - నగర పంచాయితీ మాజీ కౌన్సిలర్ దేవులే శ్యాంరావు
## - 12వ వార్డులో జోరుగా టిడిపి సభ్యత్వ నమోదు

పామిడి, నవంబర్ 19 ప్రభాతవార్త
టిడిపి మరింత బలోపేతం చేయడమే మా లక్ష్యమని ఆ పార్టీ నేత, నగర పంచాయితీ మాజీ కౌన్సిలర్ దేవులే శా్యంరావు పేర్కొన్నారు. పట్టణంలోని 12వ వార్డులో మంగళవారం నగర పంచాయితీ మాజీ కౌన్సిలర్ దేవులే శ్యాంరావు ఆధ్వర్యంలో టిడిపి సభ్యత్వ నమోదు కార్యక్రమం జోరుగా సాగింది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. రాష్ట్రాభివృద్ధి ప్రజా సంక్షేమాన్ని ఆకాంక్షిస్తూ టిడిపి అధినేత, ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు సారథ్యంలోని ఎన్డీయే ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలు, సాధిస్తున్న ప్రగతిని చూస్తున్న ప్రజలు స్వచ్ఛందంగా ముందుకొచ్చి పార్టీ సభ్యత్వాన్ని తీసుకుంటున్నారని తెలిపారు. రాష్ట్ర రైతు విభాగం కార్యదర్శి బొల్లు శ్రీనివాసరెడ్డి మాట్లాడుతూ.. పార్టీ సభ్యత్వ నమోదుకు మంచి స్పందన వస్తోందని అందువల్ల ప్రతి కుటుంబానికి టిడిపి సభ్యత్వము ఉండేలా చర్యలు తీసుకుంటున్నామని తెలియజేశారు. కార్యకర్తల సంక్షేమానికి జాతీయ అధ్యక్షులు నారా చంద్రబాబు నాయు డు, ప్రధాన కార్యదర్శి నారాలోకేష్ కృషి


టిడిపి సభ్యత్వ నమోదు కార్యక్రమాన్ని చేపడుతున్న ఆ పార్టీ శ్రేణులు

చేస్తున్నారని పార్టీ శాశ్వత సభ్యత్వము రూ. లక్ష కాగా రూ.1000తో సాధారణ సభ్యత్వము తీసుకున్న కార్యకర్తలకు గతంలో రూ.2 లక్షలు ఉన్నటువంటి భీమాను ప్రస్తు తం రూ.5లక్షలకు పెంచటమే అందుకు నిదర్శనం అన్నారు. ఈ కార్యక్రమంలో టిడిపి మాజీ కన్వీనర్ బొమ్మామోహన్, మాజీ ఎంపిటిసి సభ్యులు నల్లబోతుల శ్రీనివాసులు, పోలింగ్ బూత్ కన్వీనర్ బొమ్మా మురళీ కృష్ణ, నాయకులు సుంకప్ప, బాబుద్దీన్, కుళ్లాయప్ప, అప్పన్న కుమార్, నూర్‌భాస్కర్, హయత్, హోటల్ మున్నా తదితరులు పాల్గొన్నారు.

# ఉన్నత పాఠశాలల సమయం పొడిగింపు సరికాదు
## ఏపీటిఎఫ్ రాష్ట కార్యదర్శి గౌని,పాతిరెడ్డి

ఆత్మకూరు నవంబర్ 18 ప్రభాతవార్త
రాష్ట్రంలోని ఉన్నత పాఠశాలల సమయాల్లో మార్పులు చేయాలని పాంశాల విద్యాశాఖ నిర్ణయించడం సరైనా నిర్ణయం కాదని ఏపిటిఎఫ్‌రాష్ట్ర కార్యదర్శి గౌని,పాతిరెడ్డి అన్నారు.సోమవారం మండల పరిధిలోని ముట్టాల ఉన్నత పాఠశాలల్లో ఉపాధ్యాయ సమస్యలపై రాష్ట్ర కార్యదర్శి గౌని, పాతిరెడ్డి అధ్యక్షతన సమావేశం ఏర్పాటు చేయడం జరిగింది.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఉన్నత పాఠశాలల పనివేళలు సాయ ంకాలం 5 గంటల వరకు పెంచడం చాలా ఇబ్బందికరమైన విధానమని,ప్రస్తుతం కొనసాగిస్తూన్న విధానాన్నే కొనసాగించాలని కోరారు.
హైస్కూల్ సమయం మార్పుల నిర్ణయంపై ప్రభుత్వం పునరాలోచించాలని కోరారు.ఉన్నత పాఠశాల ప్రాధానోపాధ్యాయులపై ఏ,పి,ఏ, ఆర్,10వ తరగతి నామినల్ రోల్స్ రెండు పనులు ఒకేసారి చేపట్టడం వల్ల విపరీతమైనా పని ఒత్తడి ఉన్నందున అపార్ నమోదుకు మరికొంత సమయం కేటాయించాలని కోరారు.చాలా ప్రభుత్వం పాఠశాలల్లో ఇంగ్లీష్ ఉపాధ్యాయులు లేక బోధన కుంటుపడుతున్నదని వెంటనే కోర్టు సమస్యను పరిష్క రించి ఆంగ్లం టీచర్లు ప్రమోషన్లు చేపట్టల న్నారు .ప్రస్తుతం విధులు నిర్వహిస్తున్న పీఈటీలకు విద్యార్హత లేక పీడీలుగా ప్రమో షన్లు పొందలేకపోయిన పీఈటీ లకు ఇన్ సర్వీస్ బి,పి, ఈడీ సౌకర్యం కలించాలని, లేదా దూరవిద్య ద్వారా అవకాశం కల్పించి వారికి విద్యార్హతలు వచ్చే విధంగా ప్రభుత్వం ప్రయత్నించాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా సాంస్కృతిక శాఖ కన్వీనర్ గురు రాజ,మండల అధ్యక్షులు శ్రీనివాసులు,ప్రధాన కార్యదర్శి మదన్‌మోహన్ ,సీని యర్ నాయకులు లక్ష్మినారాయ్కణ, మల్లేష్‌రెడ్డి, రామలింగయ్య, సుభాన్, జగన్,రమణ తదితరులు పాల్గొన్నారు.


ఉపాధ్యాయుల సమస్యపై ఏర్పాటుచేసిన సమావేశంలో పాల్గొన్న ఉపాధ్యాయులు

# ఇంటర్మీడియెట్ ఫీజు నవంబర్ 21వ తేదిలోపల చెల్లించాలి

అనంతపురం న్యూటౌన్, నవంబర్ 19 ప్రభాతవార్త
అనంతపురం ప్రభుత్వ ఒకేషనల్ జూనియర్ కళాశాలలో మంగళవారం ఉదయం 10:30 గంటలకు జూనియర్ కళాశాల ప్రిన్సిపాల్ సమావేశం జరిగింది. ఈ సమావేశంకు జిల్లాలోని అన్ని ప్రభుత్వ, ఎయిడెడ్, సోషియల్ వెల్ఫేర్, ప్రైవేట్, మోడల్ స్కూల్ జూనియర్ కళాశాల ప్రిన్సిపాల్ హాజరయ్యారు. ఈ సమావేశంలో మార్చి లో జరగబోయే ఇంటర్మీడియెట్ పరీక్షల ఫీజు నవంబర్ 21వ తేదీలోపల చెల్లించవలెనని నవంబర్ 22వ తేది నుంచి వెయ్యి రూపాయల అపరాధ రుసుముతో చెల్లించాల్సి వస్తుందని, అపార్ సెంటర్ జనరేట్ చేయడంలో ప్రైవేట్ కళాశాలు ప్రత్యేకమైన శ్రద్దను తీసుకొని జూనియర్ కళాశాలలో ఏర్పాటు చేసిన ఆధార్ అప్డేషన్ సెంటర్‌లో ఎస్ఎస్‌సి మార్క్ స్ మెమో ఆధారంగా పేరును సరిచేసుకోవాలని డేటాఫ్ బర్త్‌లో తప్పు ఉన్నట్లైతే నాన్ అవైలబులిటీ సర్టిఫికెట్‌ను పొంది లేట్ రిజిస్ట్రేషన్ బర్త్ సర్టిఫికెట్‌ను ఏ విధంగా పొంద వలెను కలెక్టర్ విడుదల చేసిన పోస్టర్ ద్వారా పూర్తిగా వివరిం చడం జరిగింది. ప్రహరీ క్లబ్స్ మీద అవగాహన కల్పించారు. ఈ సమావేశంలో అనంతపురం అర్బన్ డిఎస్‌పి శ్రీనివాసులు, సర్వశిక్ష అభియాన్ నారాయ ణస్వామిలు పాల్గొన్నారని, యం.వెంకట రమణనాయక్, ప్రాంతీయ పర్యవేక్షణాధికారి, జిల్లా వృత్తి విద్యాధికారి తెలియజేశారు.


మాట్లాడుతున్న జిల్లా విద్యాశాఖ అధికారి

# అర్బన్ బ్యాంక్ ఆధ్వర్యంలో జాతీయ సహకార వారోత్సవాలలో భాగంగా రక్తదానం

అనంతపురం అర్బన్, నవంబర్ 19 ప్రభాతవార్త
స్థానిక సుభాష్‌రోడ్‌లోగల అర్బన్ బ్యాంక్‌ప్రధాన కార్యాలయంలో 71వ జాతీయసహకార వారోత్స వాలోల భాగంగా ఆరో రోజైన మంగళవారం చైర్మన్ జెఎల్ మురళీధర్ అధ్యక్షతన ఏర్పాటు చేయడమైంది. వ్యవస్థలో మహిళలు, యువత పాత్ర అనే అంశంపై జిల్లా సహకార అధికారిని అరుణకుమారి మాట్లాడుతూ.. భారతదేశంలో సహకార వ్యవస్థ స్వతంత్రానికి పూర్వమే ఏర్పాటు జరిగిందని మన భారత మొట్టమొదటి ప్రధానమంత్రి పండిత్ జవహర్‌లాల్ నెహ్రూ పంచవర్ష ప్రణాళిక ద్వారా సహకార వ్యవస్థను బలోపేతం చేయడానికి నిర్ణయాలు తీసుకోవడం జరిగిదని ఆయన జయంతి అయిన నవంబర్ 14 నుంచి వారం రోజులపాటు సహకార వారోత్సవ ఉత్స వాలను చేయడం ఆయనవారదిగా జరుగుతుందని అందులో భాగంగా 71వ సహకార వేడుకల్లో ప్రాతినిధ్యం వహించడం చాలా శుభ పరిణామం అని ప్రారంభోత్స వం రోజు జెండా ఆవిష్కరణ క్రీడా స్ఫూర్తిని నింపాలని క్రికెట్ పోటీలు, రక్త దాన కార్యక్రమాలు పెద్దఎత్తున మహిళలతో ముఖాముఖి ఏర్పాటుచేసి సహ కార వ్యవస్థపై ఆర్థిక పురోగతిపై అర్బన్ బ్యాంక్ చేసిన కార్యక్రమాలు చైర్మన్‌ని ప్రత్యేకంగా ఆమె అభినందించారు. ఈ సందర్భంగా చైర్మన్ జెఎల్ మురళీ మాట్లాడుతూ.. సహకార వారోత్స వాలను అర్బన్ బ్యాంక్ ఆధ్వర్యంలో నిర్వహించడానికి మేము మా పాలక వర్గం బ్యాంక్ సిబ్బంది ఎల్లవేళలా సహకరిస్తామని భవిష్యత్తులో కూడా ఇలాంటి కార్యక్రమాలను నిర్వహిస్తామని త్వరలోనే రాష్ట్రస్థాయి సహకార సభను మంత్రి అచ్చన్నాయుడు ఆధ్వర్యంలో చేస్తామని ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో భాగంగా క్రికెట్ పోటీల్లో బహుమతులు దానం చేసిన వారికి సర్టిఫికెట్లు బహుకరించడం జరిగింది. ఈ కార్యక్రమంలో ట్రైనింగ్ బి.శ్రీనివాసులు, సహకార విద్యాశాఖ అధికారి ఎంబి మురళీధర్, బ్యాంక్ సీఈఓ ఎం.విజయభాస్కర్ బ్యాంక్ వైస్ చైర్మన్ జె.వెంకటాద్రి పాలక వర్గ సభ్యులు రమణయ్య, కృష్ణకుమార్, ఆర్.భాస్కర్ చింతా భాస్కర్, బ్యాంక్ మేనేజర్లు సిబ్బంది, బ్యాంక్ వాటాదారులు ఖాతాదారులు పాల్గొన్నారు.


కార్యక్రమాన్ని నిర్వహిస్తున్న దృశ్యం


రక్తదానం నిర్వహిస్తున్న దృశ్యం

# ఎస్ఎస్‌బిఎన్ డిగ్రీ కళాశాలలో 57వ జాతీయ గ్రంథాలయ వారోత్సవాలు

అనంతపురం న్యూటౌన్, నవంబర్ 19 ప్రభాతవార్త
స్థానిక ఎస్ఎస్ బిఎన్ డిగ్రీ కాలేజీలో 57వ జాతీయ గ్రంథాలయ వారోత్స వాలు గత వారం రోజులుగా నిర్వహించారు. ఇందులో భాగంగా విద్యార్థులకు వక్తృత్వ, వ్యాసరచన, జికె టెస్ట్, సోలో సాంగ్స్, డ్రాయింగ్ పరీక్షలు నిర్వహించారు. ప్రతి పరీక్షకు ప్రథమ, ద్వితీయ, తృతీయ బహు మతులను విద్యార్థులకు కళాశాల కరస్పాండెంట్ పిఎల్ఎన్‌రెడ్డి, సెక్రెటరీ కె.నిర్మలమ్మ, ప్రిన్సిపాల్ డా.సి.ప్రభాకర్‌రాజు చేతుల మీదుగా అందజేశారు. అనంతరం బహుమతులు పొందిన విద్యార్థులను ఉద్దేశించి కరస్పాండెంట్, సెక్రెటరీ, ప్రిన్సిపాల్ మాట్లాడుతూ.. ఇప్పుడు, నిర్వహించిన గ్రంథాలయ వారోత్స వాలు 57వ జాతీయ గ్రంథాలయ వారోత్స వాలని ప్రతి సంవత్సరం నవంబర్ 14 నుంచి 20వ తేది వరకు నిర్వహించడం జరుగుతుందన్నారు. విద్యార్థులు గ్రంథాలయములో దాగి యున్న విజ్ఞాన బాండాగారాన్ని సమర్ధవం తంగా వినియో గించుకుని ఉన్నత స్థాయికి చేరుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో లైబ్రేరియన్ డా.సి.జయ రాముడు, లైబ్రేరియన్ కమిటీ సభ్యులు మహేష్, రాజ్‌కిశోర్, సురేంద్ర, లైబ్రేరీ సిబ్బంది బాలాజీ ప్రసాద్, రఘునాథరెడ్డి, భారతి, విద్యార్థులు పాల్గొన్నారు.


గ్రంథాలయ వారోత్సవాలను నిర్వహిస్తున్న దృశ్యం

# సామాజిక వేడుకలు

అనంతపురం న్యూటౌన్, నవంబర్ 19 ప్రభాతవార్త
నగరంలోని అర్బన్ ప్రాజెక్టు లో 3వ సెక్టార్ ఫరిధిలోని ఖాజానగర్ అంగన్‌వాడీ సెంటర్‌లో మంగళవారం సామాజిక వేడుకలు కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా కర్నూలు ఆర్జెడి విచ్చేశారు. ఈ సందర్భంగా చిన్నారులకు ఆర్జెడి చేతులు మీదుగా అన్నప్రాసన, అక్షరాస్యత నిర్వహజంచారు. అంగన్‌వాడీ కేంద్రం పరిధజలోని గర్భవతులకు బాలింతలకు వీరి పోషకాహారోగ్య స్థితి గురించి, అంగన్‌వాడీ సేవలు గురించి ఆరాతీశారు.పిల్లలకు తల్లిపాలతోపాటు అదనపు ఆహారం పెట్టేటప్పుడు, పరిచయం చేసినప్పుడు పోషకాలతో నిండి ఉండేలా చిన్నారులకు తినడానికి సౌలభ్యంగా ఉండేలా చూసుకోవాలన్నారు. అదనపు ఆహారం తీయారు చేసేటపుడు పరిశుభ్రత, వండేటప్పుడు పోషకాలు నష్టపోకుండా తయారు చేయాలని తల్లులకు సూచించారు. ఈ కార్యక్రమంలో జిల్లా మహిళా, శిశు, సాధికారత అధికారిణి, అనంతపురం అర్బన్ సిడిపిఓ, సెక్టార్ సూపర్‌వైజర్ విష్ణువర్ధన్, అంగన్‌వాడీ కార్యకర్తలు పాల్గొన్నారు.


అన్న ప్రాస నిర్వహిస్తున్న దృశ్యం

# లీడర్షిప్ శిక్షణను ఆకస్మికంగా తనిఖీ చేసిన ఆర్జెడి

అనంతపురం న్యూటౌన్, నవంబర్ 19 ప్రభాతవార్త
నగర శివారు బళ్లారి రోడ్డులో ఉన్న సిఆర్ఐటి ఇంజినీరింగ్ కాలేజీలో జరుగుతున్న లీడర్‌షిప్ శిక్షణను మంగళవారం విద్యాశాఖ కడప ఆర్జెడి శామ్యూల్ ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా ఆర్జెడి మాట్లాడుతూ.. శిక్షణలో భాగంగా నేర్చుకున్న అంశాలను పాఠశాలల్లో అమలు పరచి, నాయకత్వ లక్షణాలను తాము పాటిస్తూ ఉపాధ్యాయుల్లో, విద్యార్థుల్లో పెంపొందింప జేయాలని, తద్వారా విద్యాభివృద్ధి చెయ్యాలని కోరారు. ఎంఈఓలు, హెచ్ఎంలు సాధారణ ఉపాధ్యాయుల్లా కాకుండా లీడర్ లాగ వ్యవహరించాలని సూచించారు. శిక్షణలో క్రమశిక్షణతో పాల్గొన్నందున అందరిని అభినందించారు. శిక్షణా కార్యక్రమంలో ఉపాధ్యాయులతోపాటు కూర్చొని ఎలా బోధిస్తున్నారో.. అని స్వయంగా పరిశీలించారు. ఈ శిక్షణలో అనంతపురం, శ్రీ సత్యసాయి అన్నమయ్య జిల్లాల నుంచి ఎంఈఓలు, హెచ్ఎంలు కలిపి 239 మంది హాజరయ్యారు. ఈ శిక్షణ సెంటర్ ఇన్‌చార్జ్ ఎంఈఓ కృష్ణయ్య, ఎఎంఓ చంద్రశేఖర్‌రెడ్డి, ఏపిఓ నాగరాజు పాల్గొన్నారు.


మాట్లాడుతున్న ఆర్జెడి

# పిఏ బీఆర్ కుడి కాలువ మరమ్మత్తులు చేయించి చెరువులకు నీరు నింపండి - సిపిఎం పార్టీ నేతలు

రాప్తాడు, నవంబర్ 19 ప్రభాతవార్త
పిఎబిఆర్ కుడి కాలవలో ఉన్న కంప చెట్లు వ్యర్థాలను తొలగించి నాసిరకంగా ఉన్నటువంటి కాలువను మరమ్మత్తులు చేయించాలని సిపిఎం పార్టీ ఆధ్వర్యంలో మండల పరిధిలోని గొల్లపల్లి దగ్గర పిఏబిఆర్ కుడికాలువ పరిశీలించడం జరిగింది. ఈ సందర్భంగా సిపిఎం రాప్తాడు రూరల్ ప్రాంతీయ కార్యదర్శి టి.రామాంజినేయులు మాట్లాడుతూ.. డిసెంబర్ 1వ తేదీన పిఏబిఆర్ కుడి కాలువలకు నీళ్ల వదులుతామని జిల్లా కలెక్టర్ ఇరిగేషన్ ఎస్‌సి పత్రికలలో తెలుపారని, అలాగే కాలువల, చెరువుల, గుంటల, కంపచెట్ల, వ్యర్థాలను, గురించి ఏ అధికారి కూడా పరిశీలించడం లేదని, వాటిని తొలగించి మరమ్మత్తుల ద్వారా 49 చెరు వులకు నీళ్ల అందేలా చూడాలని, జిల్లా, మండల స్థాయి అధికారులను సిఎం పార్టీ డిమాండ్ చేస్తో ందన్నారు. ఈ కార్యక్రమంలో సిపిఎం ప్రాంతీయ కమిటీ సభ్యుడు ఎం. పోతులయ్య, రైతులు వెంకట్రావు, ఆదినారాయణరెడ్డి, పోతుల య్య తదితరులు పాల్గొన్నారు.


మాట్లాడుతున్న సిపిఎం పార్టీ నేతలు

# బాలికలు ఆత్మస్థైర్యంతో లక్ష్యాలను సాధించాలి

అనంతపురం న్యూటౌన్, నవంబర్ 19 ప్రభాతవార్త
బాలికలు చట్టాలపై అవగాహన కలిగి, ఆత్మస్థైర్యంతో లక్ష్యాలను సాధించాలని జిల్లా న్యాయ సేవ అధికార సంస్థ కార్యదర్శి సీనియర్ సివిల్ జడ్జి జి.శివ ప్రసాద్ యాదవ్ మంగళవారం బాలికల వసతి గృ హాల సముదాయాలలో జిల్లా న్యాయ సేవ అధికార సంస్థ నిర్వహించిన వసతి గృహ సందర్శన, కార్యక్రమాలలో పాల్గొని ప్రసంగించారు. 4వ తరగతి నుంచి ఉన్నత విద్య వరకు వివిధ తరగతుల విద్యార్థినులు దాదాపు 700 మంది ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు. న్యాయమూర్తి విద్యార్థులతో ముఖాముఖి మాట్లాడారు. కళాశాల విద్యార్థినుల సంక్షేమ వసతి గృహ సంక్షేమ అధికారి వసంత, షెడ్యూల్డ్ కులాల వసతి గృహ సంక్షేమ విద్యార్థులకు పలుచట్టాలపై స్థూలంగా అవగాహన కల్పించారు.


అవగాహన కల్పిస్తున్న దృశ్యం

# రాప్తాడు నియోజకవర్గం వ్యాయామ విద్య, విద్య స్పోర్ట్స్ కాంప్లెక్స్ సమావేశం

రాప్తాడు, నవంబర్ 19 ప్రభాతవార్త
మండల కేంద్రంలో మంగళవారం జిల్లా పరిషత్ పాఠశాలలో అనంతపురం రూరల్, ఆత్మకూరు, రాప్తాడు మండలాలకు సంబంధించి వ్యాయామ విద్యకు సంబంధించిన స్కూల్ కాంప్లెక్స్ సమావేశం జరిగింది. ఈ సమావే శానికి మూడు మండలాల నుంచి దాదాపు 20 మంది వ్యాయామ ఉపాధ్యా యులు పాల్గొన్నారు. ప్రభుత్వం ఎజెండా మేరకు వ్యాయామ విద్యకు సంబంధించి చర్చ నిర్వహించడం జరిగింది. ఈ సమావేశంలో ఇటీవల మరణించిన వ్యాయామ ఉపాధ్యాయ మిత్రుడు రమేష్, వారి కుమార్తె సాయి భవిత ఆత్మకు శాంతి కలగాలని రెండు నిమిషములు మౌనం పాటించడం జరిగింది. ఈ మధ్య కాలంలో జిల్లాలో అభివృద్ధి చెందుతున్న రగ్బీక్రీడను పరిచయం చేడానికి అనంతపురం జిల్లా రగ్బీ సంఘ సభ్యులు శంకర్, సుమంత్, తమిళనాడు కోచ్ నోయిల్ ఎడ్వర్డ్ రగ్బీ, క్రీడకు సంబంధించి స్కిల్స్, క్రీడా నియమాలను తెలియజేయడం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా స్కూల్ కాంప్లెక్స్ చైర్మన్, ప్రధానోపాధ్యాయులు సాంబ శివుడు, మండల విద్యాధికారి మల్లికార్జున, కేశవయ్య హాజరు కావడం జరిగి నట్లు కాంప్లెక్ స్ కోఆర్డినేటర్లు ఎన్.కేశవమూర్తి, బి.రాజశేఖర్‌రెడ్డి తెలియ జేశారు.


రాప్తాడు నియోజకవర్గం వ్యాయామ విద్య, విద్య స్పోర్ట్స్ కాంప్లెక్స్ సమావేశం

# పాఠశాలలను తనిఖీ చేసిన ఆర్జెడి

అనంతపురం న్యూటౌన్, నవంబర్ 19 ప్రభాతవార్త
విద్యాశాఖ కడప ఆర్జెడి శామ ఊయల్ మంగళవారం జిల్లాకు వచ్చిన సందర్భంగా జిల్లా కేంద్రంలో రుద్రంపేటలో ఉన్న జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలను ఆకస్మికంగా తనిఖీ చేశారు. అన్ని తరగతి గదులను పరిశీలించగా ఒక గదిలో విద్యార్థులు నేలపైన కూర్చుని ఉండటానికి గమనించి ఎందుకు కింద కూర్చున్నారని హెచ్‌ంతో ఆరాతీశారు. అదే విధంగా అక్కడే ఉన్న మండల ప్రాథమిక పాఠశాలను కూడా తనిఖీ చేశారు. అక్కడ కూడా విద్యార్థులతో మాట్లాడారు. అదే విధంగా పాపంపేటలో ఉన్న జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలను కూడా తనిఖీ చేశారు. అక్కడ రికార్డులను పరిశీలించారు.


రుద్రంపేట స్కూల్ విద్యార్థులతో మాట్లాడుతున్న ఆర్జెడి


**CHANGE OF NAME**

GONUGUNDLA CHINNA VEERA BALAJI (OLD NAME) S/O CHINNA VEERA BHADRAIAH GONUGUNDLA, D.NO: 21-31 BACHHARAO STREET, OLD TOWN POST OFFICE, ANANTAPUR-515001 (A.P.).I HAVE CHANGED MY NAME FROM GONUGUNDLA CHINNA VEERA BALAJI (OLD NAME) TO **GONUGONDLA CHINNA VEERA BALAJI** (NEW NAME) HENCEFORTH I AM BEING CALLED **GONUGONDLA CHINNA VEERA BALAJI** (NEW NAME) FOR ALL PURPOSES.

**CHANGE OF NAME**

GONUGUNDLA SHILPA (OLD NAME) W/O GONUGONDLA CHINNA VEERA BALAJI, D.NO: 21-31 BACHHARAO STREET, OLD TOWN POST OFFICE, ANANTAPUR-515001 (A.P.). I HAVE CHANGED MY NAME FROM GONUGUNDLA SHILPA (OLD NAME) TO **GONUGONDLA SHILPA** (NEW NAME) HENCEFORTH I AM BEING CALLED **GONUGONDLA SHILPA** (NEW NAME) FOR ALL PURPOSES.


# రోడ్డుకు ఇరువైపులా ముల్లకంపల తొలగింపు

శింగనమల, నవంబర్ 19 ప్రభాతవార్త
మండల పరిధిలోని తరిమెల గ్రామం నుంచి నిదనవాడ గ్రామం వదరకు ఎమ్మెల్యే బండారు శ్రావణిశ్రీ ఆదేశాల మేరకు రోడ్డుకు ఇరువైపులా ఉన్న కంప చెట్లను తరిమెల గ్రామ సర్పంచు బి.ఓబులేసు తొలగింప జేశారు. ప్రమాదానికి ఆస్కారం ఉండటంతో పూర్తిగా కంప చెట్లను తొలగిస్తున్నట్లు ఆయన తెలిపారు.


: జెసిబితో ముళ్లకంపలను తొలగిస్తున్న దృశ్యం

# గుమ్మెల్యే పల్లిలో స్వచ్ఛత పరిశుభ్రత

శింగనమల, నవంబర్ 19 ప్రభాతవార్త
మండల పరిధిలోని గుమ్మేపల్లి గ్రామ పంచాయితీ పరిధిలో మంగళవారం గ్రామ సర్పంచు దేగల లలితమ్మ, తెలుగుదేశం పార్టీ జిల్లా అధికార ప్రతినిధి దేగల కృష్ణమూర్తి ఆధ్వర్యంలో శుభ్రత పరి శుభ్రత కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. గ్రామంలో విషజ్వరాలు ప్రబ లకుండా డ్రైనేజీని శుభ్రం చేయడం జరిగిందని, అనంతరం బ్లీచింగ్ పౌడర్‌ను చల్లినట్లు తెలిపారు. గ్రామంలో ప్రజలు చెత్తా చెదారం ఎక్కడ పడితే అక్కడ వేయకుండా పరిశుభ్రతను పాటించాలని వారు తెలిపారు.


సైడ్ కాలువలు శుభ్రం చేస్తున్న దృశ్యం

# రహదారుల నిర్మాణం కొరకు అధికారుల పరిశీలన

.శింగనమల, నవంబర్ 19 ప్రభాతవార్త
మండల కేంద్రంలోని శ్రీరంగరాయల చెరువు ఆయకట్టు కింద ఎమ్మెల్యే బండారు శ్రావణిశ్రీ ఆదేశాల మేరకు రహదారుల నిర్మాణం కోసం మంగళవారం శింగనమల విఆర్ఓ తాతయ్య, గ్రామ సర్వేయర్ పవన్, గ్రామస్తుల ఆధ్వర్యంలో పరిశీలించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. శింగనమల చిన్న కాలువ శివాలయం ఒని మార్గంలో టెక్కె వరకు టెక్కె ప్రాంతం నుంచి కింది వరకు సిసి రోడ్డు నిర్మాణానికి చిన్న కాలువ, పెద్ద కాలువ, పుంజుకాలువ, శివపురం కాలువ తూము నుంచి కాలువపై ఆఖరి వరకు మట్టి రోడ్డు నిర్మాణానికి పరిశీలన చేస్తున్నట్లు వారు తెలిపారు.


రహదారిని పరిశీలిస్తున్న రెవెన్యూ అధికారులు

# స్టడీ సెంటర్‌లను ప్రభుత్వం ఏర్పాటు చేయాలి
## - యుటియఫ్ రాష్ట్ర కార్యదర్శి వి.కోటేశ్వరప్ప

అనంతపురం న్యూటౌన్, నవంబర్ 19 ప్రభాతవార్త
కరోనా తరువాత గ్రామాలలో విద్యార్థులు వారి ఇండ్లలో చదవడం, రాయడం నేర్చుకోవడం లాంటి కార్యక్రమాల పట్ల శ్రద్ధ పెట్టడం లేదని తల్లిదం డ్రులు చెబుతున్నారు. ఈ సమస్యకు పరిష్కారం ప్రతి గ్రామంలో ప్రభుత్వం స్టడీ సెంటర్‌లను ఏర్పాటు చేస్తే వారి విద్యా ప్రమాణాలు మెరుగు పడుతాయని, అలాగే ఎక్కడో దూరంగా చదివే వారు కూడా తిరిగి వాళ్ల గ్రామాలలో చేరే అవకాశం ఉంటుందని యుటిఎఫ్ రాష్ట్ర కార్యదర్శి కోటేశ్వరప్ప మంగళవారం ఒక ప్రకటనలో తెలిపారు. తల్లిదండ్రులు వారి స్తోమతకు మించి విద్యపై ఖర్చు చేస్తున్నారని, ఇలా స్టడీ సెంటర్‌లను పెట్టడం ద్వారా తిరిగి గ్రామాల వెలుపల ఉన్న విద్యార్థులు వారి స్వంత గ్రామ పాఠశాలలో చేరే అవకాశం ఉంటుందని అభిప్రాయం వెలిబుచ్చారు.


వి.కోటేశ్వరప్ప

# ఘనంగా ఇందిరాగాంధీ జయంతి

అనంతపురం, నవంబర్ 19 ప్రభాతవార్త బ్యూరో
రాష్ట్ర పిసిసి అధ్యక్షురాలు షర్మిల ఆదేశాల మేరకు మాజీ ప్రధానమంత్రి ఇందిరాగాంధీ 107వ జయంతి సందర్భంగా జాతీయ కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో నిర్వహించారు. ఈ సందర్భంగా మంగళవారం ఆమె విగ్రహానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. భారతదేశం 1969లో బ్యాంకుల జాతీయీకరణ ద్వారా సామాన్యులకు ఆర్థిక అవకాశాలు అందించారు. హరిత విప్లవం ప్రవేశ పెట్టి భారతదేశాన్ని ఆహార భద్రత కలిగిన దేశంగా మార్చారన్నారు. గరీబీ హటావో నినాదంతో పేదల సంక్షేమానికి కృషి చేశారన్నారు. ఈ కార్యక్రమంలో సీనియర్ నాయకురాలు కాపు గాజుల వాసు, ఇంతియాజ్ బాషా, కృష్ణ, హరి, చంద్రశేఖర్‌రెడ్డి, నిశాంత్ తదితరులు పాల్గొన్నారు.


కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో జయంతిని నిర్వహిస్తున్న దృశ్యం

# శకుంతలమ్మ మరణం పట్ల సిపిఐ రాష్ట్ర కార్యదర్శి కె.రామకృష్ణ ప్రగాఢ సంతాపం

అనంతపురం, నవంబర్ 19 ప్రభాతవార్త బ్యూరో
అనంతపురం జిల్లా మహిళా సమాఖ్య నాయకురాలు శకుంతలమ్మ మరణం పట్ల ప్రగాఢ సంతాపం తెలియజేస్తున్నట్లు సిపిఐ రాష్ట్ర క్యాదర్శి కె.రామకృష్ణ మంగళవారం ఒక ప్రకటనలో పేర్కొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. అనంతపురం జిల్లాలో సిపిఐ మహిళా సమాఖ్య నాయకురాలుగా శకుంతలమ్మ అలుపెరుగని పోరాటాలు చేశారన్నారు. నమ్మిన సిద్దాంతం కోసం తుది వరకు నిలిచిన శకుంతలమ్మ సేవలు నేటి తరానికి స్ఫూర్తిదాయకమన్నారు. ఆమె పార్థవదేహాన్ని మెడికల్ కాలేజీకి విద్యార్థుల పరిశోధన కోసం ఇవ్వాలని కుటుంబ సభ్యులు నిర్ణయించడం అభినందనీయమన్నారు. బతికున్నంతకాలం సమాజ సేవ కోసం కృషి చేసిన శకుంతలమ్మ మరణానంతరం కూడా సమాజానికి ఉపయోగపడటం ఆదర్శనీయమని రామకృష్ణ పేర్కొన్నారు.

# ఘనంగా 71వ అఖిల భారత సహకార వారోత్సవాలు


సహకార సంఘ వారోత్సవాల్లో పాల్గొన్న అధికారులు

ఆత్మకూరు నవంబర్ 18 ప్రభాతవార్త
మండల కేంద్రంలోని పి,యాలేరు సహకార బ్యాంక్ కార్యాలయంలో 71వ అఖిల భారత సహకార వారోత్స వాలు అసిస్టెంట్ రిజిస్టర్ జె,ఆదినారాయణ ఆధ్యక్షతన ఘనంగా నిర్వహించారు.ఈ కార్యక్రమానికి డివిజనల్ సహకార అధికారి జి,కె,బాలగంగాధర్ ముఖ్య అతిథిగా హాజరైన్నారు.ఈ సందర్భంగా పలురువురు అధికారులు మాట్లాడుతూ గ్రామీణ ప్రాంతాల్లో ఉన్న సన్న,చిన్నకారు రైతులకు అందుబాటులో ఉంటూ సహకార సంఘాలు విస్తృత సేవలు అందిస్తున్నా యన్నారు.వికసిత్ భారత్ నిర్మాణంలో సహకార సంఘాల పాత్ర ఎంతో ముఖ్యమైనదన్నారు.ఇతర బ్యాంక్‌లతో పోల్చితే సహకార సంఘాలు ద్వారా తక్కువ ఖర్చుతో,వడ్డీతో సేవలను సంఘాలు,డి,సి,సి,బి ద్వారా అందిస్తామన్నారు.సంఘ సభ్యులకు నాణ్యమైన సేవలను అందిస్తామన్నారు,ఈ కార్యక్రమంలో ఆత్మకూరు బ్రాంచ్ మేనేజర్ మంజుల, సూపర్‌వైజర్ సృజన,సీనియర్ ఇన్స్‌పెక్టర్లు మల్లిఖార్జున,పి.యాలేరు సహకార స ంఘం సిఈఓ హనుమంతరెడ్డి,సృజన,సూపర్‌వైజర్ జోతిర్మయి,రైతులు తదితరులు పాల్గొన్నారు.


## ఆంధ్రప్రగతి గ్రామీణ బ్యాంకు
గార్లదిన్నె

### బంగారు నగల వేలం ప్రకటన

ఇందుమూలముగా యావన్మంది ప్రజలకు తెలియజేయడం ఏమనగా క్రింద కనబరచిన వ్యక్తి **"ఆంధ్రప్రగతి గ్రామీణ బ్యాంకు"** శాఖలో **"బంగారు నగలు"** తాకట్టుపెట్టి రుణం పొంది గడువు మీరిననూ మరియు మీరు పొందిన ఇతర ఋణములు మొండి బకాయి అయిననూ పలుమార్లు నోటీసులు పంపిననూ తిరిగి చెల్లించనందున సదరు బంగారు నగలు **30-11-2024 తేదీ శనివారం మధ్యాహ్నం 3 గం॥లకు** వేలం వేయబడును. ఆభరణముల వేలము గార్లదిన్నె బ్రాంచ్ నందు నిర్వహించబడును.

| క్ర. సం. | అప్పుదారుని పేరు తండ్రి/భర్త పేరు, గ్రామము | బ్రాంచ్ పేరు | అప్పు ఖాతా సంఖ్య | స్థూల బరువు గ్రాములలో |
|---|---|---|---|---|
| 1. | యర్రగుడి బాబా యూనుస్, తండ్రి హుసేన్‌సాబ్ కల్లూరు గ్రామం, గార్లదిన్నె మండలం | గార్లదిన్నె | 91152549732 | 47.4 |

**వేలం షరతులు :** 1) ఈ ఖాతాదారులలో ఎవరైనా బ్యాంకు వారు పంపిన నోటీసులు ఏ కారణం చేతైనా అందని ఎడల నోటీసులు తిరిగి వచ్చిన ఎడల వారికి కూడా ఈ ప్రకటన పూర్వకంగా తెలియజేయడమైనదిగా భావించవలెను. 2) ఖాతాదారుల్లో ఎవరైనా మరణించియుండిన యెడల వారి వారసులకు ఈ ప్రకటన పూర్వకంగా తెలియజేయడమైనదిగా భావించవలెను. 3) ఏ విధమైన కారణము చూపకనే వేలం షరతులు మార్చుటకు గానీ, వేలము వాయిదా వేయుటకు గానీ, రద్దు చేయుటకు గానీ బ్యాంకు వారికి పూర్తి అధికారం కలదు. 4) వేలం నందు పాల్గొనదలచినవారు 30-11-2024వ తేదీన ఉదయం 10 గంటల నుండి మధ్యాహ్నం 1 గంట వరకు రూ॥10,000/- ధరావత్తు మొత్తం చెల్లించిన తరువాత ఐ.డి. ప్రూఫ్ ఇచ్చి నెంబరు రిజిష్టరు చేసుకొనవలెను. ధరావత్తు చెల్లించి రిజిష్టరు చేసుకొన్న వ్యక్తిని మాత్రమే వేలము వేయు హాలులోకి అనుమతించబడును. 5) హెచ్చు పాటదారుడు మొత్తం పాట సొమ్మును అదే రోజు చెల్లించి వస్తువులను పొందవలయును లేని యెడల ధరావత్తు కోల్పోవుదురు. 6) నగల బరువుకు నాణ్యతకు బ్యాంకు వారి పూచీ ఏమీ లేదు. 7) వేలం ద్వారా వచ్చిన సొమ్ము బాకీ మొత్తమునకు సరిపోని యెడల చట్టరీత్యా చర్యలు తీసుకొని మిగిలిన బాకీ మొత్తము రాబట్టుకొనబడును. 8) ఇందలి ఖాతాదారులకు ఎవరికైనా మిగతా అప్పులు ఉన్నచో మిగిలిన సొమ్ము ఆ ఖాతాకు సర్దుబాటు చేయబడును. 9) వ్యాట్ మరియు ఇతర ట్యాక్సులు పాటదారుడే భరించవలెను. 10) వేలమునకు సంబంధం లేకుండా బంగారు ఆభరణములు బహిరంగ మార్కెట్‌లో అమ్ముదానికి బ్యాంకు వారికి హక్కులు కలవు.

తేది : 20-11-2024 సం/- బ్రాంచ్ మేనేజర్
స్థలం : గార్లదిన్నె గార్లదిన్నె

# .ప్రతి ఒక్కరూ వికసిత్ భారతదేశం కోసం కృషి చేయాలి

## - యువత అభివృద్ధితోతోనే దేశ అభివృద్ధి - యువత గురువుల పట్ల భక్తి శ్రద్ధలు కలిగి ఉండాలి - జిల్లా కలెక్టర్ వినోద్‌కుమార్

అనంతపురం న్యూటౌన్, నవంబర్ 19 ప్రభాతవార్త

ప్రతి ఒక్కరూ వికసిత భరత్ కోసం కృషి చేయాలని, యువత అభివృద్ధితోనే దేశాభివృద్ధి సాధ్యమని నెహ్రూ యువ కేంద్రం ఆధ్వర్యంలో ఉత్సాహంగా జిల్లా స్థాయి యువ ఉత్సవ్-2024 కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ డాక్టర్ వినోద్‌కుమార్ పేర్కొన్నారు. భారత ప్రభుత్వం యువజన వ్యవహారాలు క్రీడల మంత్రిత్వ శాఖ, నెహ్రూ యువ కేంద్రం అనంతపురం ఆధ్వర్యంలో మంగళవారం నగరంలోని జవహర్‌లాల్ నెహ్రూ టెక్నాలాజికల్ యూనివర్సిటీ ఆడిటోరియంలో జిల్లాస్థాయి యువ ఉత్సవ్ కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ వినోద్‌కుమార్, జేఎన్‌టియు ఉపకులపతి ఆచార్య సుదర్శన్‌రావు, కళాశాల ప్రిన్సిపాల్ ఆచార్య చెన్నారెడ్డి, నెహ్రూ యువ కేంద్రం జిల్లా యువ అధికారి కె.మణికంఠ, జాతీయ యువజన అవార్డు గ్రహీత బిసాటి భరత్, కార్యక్రమ అధికారి జి.శ్రీనివాసులు, రాష్ట్రపతి అవార్డు గ్రహీత బిసాటి జీవన్‌కుమార్ పాల్గొని జ్యోతి ప్రజ్వలన చేసి స్వామి వివేకానంద చిత్రపటానికి పుష్పాంజలి ఘటించి కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ.. ప్రతి ఒక్కరూ ప్రధానమంత్రి నరేంద్రమోదీ పేర్కొన్న పంచ ప్రాణాలు ఆదర్శంగా తసీఉకుని వికసిత భారత్-2047 కోసం కృషి చేయాలని పేర్కొన్నారు. అలాగే అత్యధిక శాతం మ ంది యువత ఉన్న ఈ దేశంలో యు వత సక్రమమైన మార్గంలో పయనించాలని, తద్వారా అభివృ ద్ధి, దేశాభివృద్ధి జరిగే విధంగా చూడాలన్నారు. ఈ కార్యక్రమం నా చిన్నత నాన్ని గుర్తు చేసిందని, కర్ణాటకలో భరతనాట్యం ఎక్కువగా చేస్తారని, తాను చిన్నప్పుడు శివమొగ్గ జిల్లాలో ని అక్కతో కలసి వెళ్లే వాడిని అన్నారు. ఇలాంటి కార్యక్రమా నికి రావడం చాలా సంతోషం కలిగించిందన్నారు. జెఎన్‌ట ియుఏ విసి ఆచార్య సుదర్శన ్రావు మాట్లాడు తూ.. జేఎన్‌టియుఏలో జిల్లా స్థాయి యువ ఉత్సవ్‌ను నిర్వ హించ డం చాలా అభినం దించ దగ్గ విషయం అని పేర్కొ న్నారు. అలాగే జిల్లాస్థాయిలో గెలుపొందిన యువత రాష్ట్ర, జాతీయ స్థాయిలో ఉత్తమ ప్రతిభ కనబరిచి మన జిల్లాకు మంచి పేరు తీసుకొని రావాలని పేర్కొన్నారు. నెహ్రూ యువ కేంద్ర జిల్లా య ఉవ అధికారి కె.మణికంఠ మాట్లాడుతూ.. జిల్లాస్థాయి యువ ఉత్సవంలో భాగంగా యువతకు సైన్స్ మేళా గ్రూప్, ఇంజివిజువల్, యంగ్ రైటర్స్ కాంటెస్ ట, యంగ్ ఆర్టిస్ట్ కాంటెస్ట్, ఫోటోగ్రఫీ కాంటెస్ట్, వర్క్‌షాప్, డిక్లమేషన్, కాంటెస్ట్, జిల్లా గ్రూప్ కల్చరల్ ఫెస్టివల్ నిర్వహి స్తున్నామని తెలియజేశారు. కార్యక్రమంలో భాగంగా యువతకు అందిస్తున్న వివిధ సేవలు గురించి ఇండియన్ రెడ్ క్రాస్ సొసైటీ అనంతపురం ఉ పాధ్యక్షులు, కార్యదర్శి మోహ న్ కృష్ణ, కాత్యాయిని ఆసుపత్రి డాక్టర్ గరుగు బాలాజీ, మై గవర్నమెంట్ సంస్థ ప్రతినిధులు నాగేంద్ర, అమరేష్, ఎక్ పెడ్ మాకానాం కార్యక్రమం నిర్వహకులు నవని, కల్పన వారి స్టాల్ ఏర్పాటు చేసి అవగాహన కలిగించారు. జాతీయ యువజన అవార్డు గ్రహీత బిసాటి భరత్ మాట్లాడుతూ.. పోటీలలో గెలుపొందిన యువతకు నగదు బహుమతి, ట్రోఫీ, కేంద్ర ప్రభుత్వం ప్రశంసా పత్రం అందించారు. ఈ కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపాల్ ఆచార్య చెన్నారెడ్డి, కార్యక్రమ అధికారి జి.శ్రీనివాసులు, రాష్ట్రపతి అవార్డు రగహీత బిసాటి జీవన్‌కుమార్, విద్యార్థిని, విద్యార్థులు పాల్గొన్నారు.


కార్యక్రమాన్ని ప్రారంభిస్తున్న జిల్లా కలెక్టర్ తదితరులు

# చలి మొదలైంది...హాస్టల్ విద్యార్థులకు అందని దుప్పట్లు...!

## నేటికీ ఎస్సీ హాస్టల్ విద్యార్థులకు ఇవ్వని వైనం - ఇక బీసీ హాస్టల్ విద్యార్థులకు ఒక దుప్పటి మాత్రమే పంపిణీ - ఆయా సంక్షేమ శాఖల ఉన్నతాధికారుల నిర్లక్ష్యమే కారణం

అనంతపురం న్యూటౌన్, నవంబర్ 19 ప్రభాతవార్త

ప్రతి విద్యా సంవత్సరం ప్రారంభంలోనే ప్రభుత్వ హాస్టల్స్ విద్యార్థులకు దుప్పట్లు పంపిణీ చేయాలనే ప్రభుత్వ నిబంధన వుంది. కానీ ఆయా సంక్షేమ శాఖల ఉన్నతాధికారుల నిర్లక్ష్యం కారణంగా ఎస్సీ హాస్టల్స్ విద్యార్థులకు నేటికీ దుప్పట్లు పంపిణీ చేయకపోవడం గమనార్హం. అనంతపురం జిల్లాలో ఎస్సీ-54, ఎస్టీ-5, బీసీ-58 హాస్టల్స్ వున్నాయి. ఇందులో 14,178 మంది విద్యార్థులున్నారు. ఈ విద్యార్థులకు ప్రతి ఎడాది విద్యా సంవత్సరం ప్రారంభం (జూన్-12)న దుప్పట్లు (బెడ్‌షీట్-కార్పెట్) రెండు ఇవ్వాలనే ప్రభుత్వ నిబంధన వుంది. కానీ ఎస్సీ హాస్టల్స్ విద్యార్థులకు సగం విద్యా సంవత్సరం ముగిసినా కూడా నేటికీ దుప్పట్లు పంపిణీ చేయకపోవడం ఆ శాఖ ఉన్నతాధికారుల నిర్లక్ష్యానికి నిదర్శనం. అంతే కాకుండా బీసీ హాస్టల్స్ విద్యార్థులకు కూడా కేవలం నాలుగు రోజుల క్రితం మాత్రమే బెడ్‌షీట్ మాత్రమే ఇచ్చి, కార్పెట్‌ను పంపిణీ చేయకపోవడం గమనార్హం. ఇక ఎస్టీ హాస్టల్ విద్యార్థులకు ఆగస్టులో కార్పెట్, అక్టోబర్‌లో బెడ్‌షీట్లను పంపిణీ చేశారు. ప్రస్తుతం చలి కూడా మొదలైంది. ఉదయం 7 గంటల వరకు పొగమంచు కప్పుకుంటుంది. తిరిగి సాయంత్రం 6 గంటలకే చలి ప్రారంభం అవుతోంది. చలి వలన అనేక చర్మ వ్యాధులు వచ్చే అవకాశాలున్నాయి. విద్యార్థులకు ఇలాంటి సమస్యలు రాకముందే దప్పట్లు పంపిణీ చేయాల్సిన బాధ్యత ఆయా సంక్షేమ శాఖల ఉన్నతాధికారులపై వుంది. కానీ ఎస్సీ హాస్టల్స్ విద్యార్థులకు నేటికీ ఒక దుప్పటి కూడా పంపిణీ చేయకపోవడంతో విద్యార్థులు తమ ఇంటి నుంచి తెచ్చుకున్న బెడ్‌షీట్లనే కప్పుకుంటున్నారు. మరి కొందరు విద్యార్థులు అయితే వారికి స్వంతంగా బెడ్‌షీట్లు తెచ్చుకొనే స్థోమత కూడా లేకపోవడంతో సాటి విద్యార్థుల బెడ్‌షీట్లనే కప్పుకుంటున్నారు. బీసీ హాస్టల్స్ విద్యార్థులకు కింద పరుచుకో వడానికి కార్పెట్ ఇవ్వపోవడంతో బెడ్‌షీట్‌నే సగం కింద పరుచుకొని... మిగతా సగాన్ని కప్పుకొని పడుకుంటున్నారు. మరి కొందరు స్వంత దుప్ప ట్లనే విని యోగిస్తున్నారు. దీనిని బట్టి చేస్తూ ఆయా సంక్షేమ శాఖల ఉన్నతా ధికారులలో ఒక్కరు కూడా ప్రభుత్వ నిబంధన ప్రకారంగా జూన్ లోనే దుప్పట్లు పంపిణీ చేయలేదన్నది స్పష్టంగా అర్థం అవుతోంది. కనీసం ఇప్పటికైనా ఆయా సంక్షేమ శాఖల ఉన్నతాధికారులు నిర్లక్ష్యం వీడి విద్యా ర్థులకు దుప్పట్లు పంపిణీ చేయాలని పలు విద్యార్థి సంఘాలు డిమాండ్ చేస్తున్నాయి.. అయితే దీనిపై ఉన్నతాధికారులు ఏ విధంగా స్పందిస్తా యన్నది వేచి చూడాల్సి ఉంది.


అనంతపురం ఎస్‌సి బాయ్స్ ప్రీ మెట్రిక్ హాస్టల్‌లో బెడ్ షీట్లు లేకుండా చలికి అలాగే పడుకున్న విద్యార్థులు

**దుప్పట్లు ఇవ్వలేదన్న మాట వాస్తవమే : ఎస్సీ వెల్ఫేర్ డీడీ ప్రతాప్ సూర్యనారాయణరెడ్డి :** జిల్లాలోని ఎస్సీ హాస్టల్స్ విద్యార్థులకు నేటికీ దుప్పట్లు ఇవ్వలేదన్న మాట వాస్తవమే. ఉన్నతాధికారుల దృష్టికి తీసుకెళ్లి వారంలో పంపిణీ చేసేలా చర్యలు తీసుకుంటాం.

**బెడ్‌షీట్ ఇచ్చాము...కార్పెట్ ఇవ్వలేదు : బీసీ వెల్ఫేర్ డీడీ ఖుష్బూ కొఠారి**

జిల్లాలోని బీసీ హాస్టల్స్ విద్యార్థులకు నాలుగు రోజుల క్రితమే బెడ్‌షీటు ఇచ్చాము. కార్పెట్ రాకపోవడంతో ఇవ్వలేదు. ఉన్నతాధికారుల దృష్టికి తీసుకెళ్లి కార్పెట్ పంపిణీ చేసేలా చర్యలు తీసుకుంటాము.

**ఆగస్టులో ఒకటి, అక్టోబర్‌లో ఒకటి ఇచ్చాము : డిటిడబ్ల్యూవో రామాంజినేయులు**

ఈ విద్యా సంవత్సరంలో జిల్లాలోని ఐదు ఎస్టీ హాస్టల్స్‌లోని విద్యార్థులకు ఆగస్టులో కార్పెట్, అక్టోబర్‌లో బెడ్‌షీట్లు ఇచ్చాము. ఇక నుంచి ప్రతి విద్యా సంవత్సరం ప్రారంభంలోనే విద్యార్థులకు బెడ్‌షీట్లు ఇచ్చేలా చర్యలు తీసుకుంటాము.

# నాగసముద్రంలోని పురాతన శివాలయం పునర్నిర్మాణానికి నిధులు ఇవ్వండి

## - నాగ సముద్రం గ్రామస్తులు ఎమ్మెల్యే పరిటాల సునీతతో కలిసి, దేవాదాయ శాఖ మంత్రికి విజ్ఞప్తి - టిటిడి ద్వారా నిధులు కేటాయించాలని విజ్ఞప్తి - సానుకూలంగా స్పందించిన దేవాదాయ శాఖ మంత్రి

చెన్నేకొత్తపల్లి, నవంబర్ 19 ప్రభాతవార్త

చెన్నేకొత్తపల్లి మండలం, నాగసముద్రం గ్రామంలోని, పురాతన శివాలయం పునర్నిర్మాణానికి నిధులు ఇవ్వాలని, దేవాదాయ శాఖ మంత్రిని నాగసముద్రం గ్రామస్తులు కోరారు. మంగళవారం అసెంబ్లీ సమావేశాలు జరుగుతున్న నేపథ్యంలో అమరావతిలో రాప్తాడు ఎమ్మెల్యే పరిటాల సునీత, నాగసముద్రం గ్రామస్తులు కలిశారు. ఈ సందర్భంగా శివాలయం పునర్నిర్మాణానికి సంబంధించి అంశం గురించి దేవాదాయ శాఖ మంత్రి దృష్టికి తీసుకెళ్లాలని, ఎమ్మెల్యేకి గ్రామస్తులు విజ్ఞప్తి చేశారు. దీంతో ఎమ్మెల్యే సునీత గ్రామస్తులతో కలసి దేవాదాయ శాఖ మంత్రి ఆనం రామానారాయణరెడ్డికి వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా మంత్రికి తెలియజేస్తూ.. గ్రామంలో 50 సెంట్లు స్థలంలో పురాతన శివాలయం ఉందని, అయితే ఆలయం పూర్తిగా శిథిలావస్తకు చేరుకున్న నేపథ్యంలో పునర్నిర్మాణానికి కొందరు దాతలు ముందుకు వచ్చా ంన్నారు. అయితే తిరుమల తిరుపతి దేవస్థానం ద్వారా నిధులు వచ్చే విధంగా చూడాలని మంత్రికి గ్రామ స్తులు విజ్ఞప్తి చేశా రు. ఎమ్మె ల్యే సునీతతోపాటు గ్రామస్తుల విజ్ఞప్తిపై మ ంత్రి ఆనం రామా నారాయణ రెడ్డి సానుకూలంగా స్పందించారన్నారు. వెంటనే దేవాదాయ శాఖ ఇంజినీర్ల ద్వారా అంచ ానాలు వేయించి నిధులు వచ్చేలా చ ఊస్తామని మంత్రి హామీ ఇచ్చారన్నారు.


వినతిపత్రం అందజేస్తున్న దృశ్యం

# రుణాల మంజూరు లక్ష్యాలను పూర్తి చేయాలి

## - జిల్లా అధికారులు, బ్యాంకర్లు సమన్వయంతో పనిచేయాలి - జిల్లా కలెక్టర్ డా.వినోద్‌కుమార్

అనంతపురం న్యూటౌన్, నవంబర్ 19 ప్రభాతవార్త

కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వ పథకాలకు సంబంధించిరుణాలు మంజూరు లక్ష్యాలను ఎప్పటికప్పుడు పూర్తి చేయాలని, ఇందుకు జిల్లా అధికారులు, బ్యాంకరు ్ల సమన్వయంతో పని చేయాలని జిల్లా కలెక్టర్ డాక్టర్ వినోద్‌కుమార్, ఆదేశించారు. అనంతపురం నగరంలోని జిల్లా పరిషత్‌లో ఉన్న డిపిఆర్‌సి భవన్‌లో మంగళవారం నిర్వహించిన జిల్లా ంసప్రదింపుల కమిటీ, జిల్లా స్థాయి సమీక్షా సమావేశంలో జిల్లా కలెక్టర్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ.. ఆయా పతకాలకు సంబంధించి రుణాల మంజూరులో కేటాయించిన లక్ష్యానికి అనుగుణంగా పురోగతి సాధించాలని ఈ ప్రక్రియను మరింత బలోపేతం చేయాలన్నారు. కొద్ది రోజుల క్రితం నగరంలోని ఏపిఎస్పీడిసిఎల్ ఎ స్‌ఈ కార్యాలయం ప్రాంగణంలో ప్రధానమంత్రి సూర్యఘర్ మేళా నిర్వహించడం జరిగిందని, అలాగే కలెక్టరేట్‌లో పిఎంఈజిపి, స్టాండప్ ఇండియా, తదితర పథకాల కింద రుణ మేళా కార్యక్రమాన్ని నిర్వహించి పలువురు లబ్దిదారులకు రుణాలు అందించడం జరిగిందని, ఇందులో బాగా పని చేసిన బ్యాంకర్లను, ఎల్డీఎంని అభినందించారు. మెప్మా కింద ఎన్‌హెచ్‌జి బ్యాంకు లింకేజ్‌కి సంబంధించి జిల్లాకు 2010 ఎస్‌హెచ్‌జిలకు బ్యాంకు లింకేజ్ చేయాలని లక్ష్యం విధంగా, అందులో గత సెప్టెంబర్ వరకు 1,005 ఎస్.హెచ్‌జిలకు బ్యాంకు లింకేజ్ చేయాల్సి ఉండగా, 1,441 బ్యాంకు లింకేజ్ చేయడం జరిగిందని, 143. 38 శాతం లక్ష్యాన్ని చేరుకోవడం జరిగిందన్నారు. ఈ ఏడాది కేటాయించిన లక్ష్యానికి మించి మరింత ముందుకు వెళ్లి బ్యాంకు లింకేజీలు చేపట్టాలని ఆదేశించారు. స్టాండప్ ఇండియా పథకం కింత గతేడాది 30 శాతం, ఈ ఏడాది ఇప్పటి వరకు 40 శాతం మాత్రమే రుణాలు ఇవ్వడం జరిగిందని, కేటాయించిన లక్ష్యానికి అనుగుణంగా అర్హులైన లబ్దిదారులకు ఆయా కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వ పథకాల కింద రుణాలను మంజూరు చేయాలని ఆదేశించారు. ఈ సమావేశంలో ఎల్‌డిఎం నర్సింగ్ రావు, డిఆర్‌డిఏ పిడి ఈశ్వరయ్య, నాబార్డు ఏజిఎం అనురాధ, జిల్లా వ్యవసాయ అధికారి ఉమా మహేశ్వరమ్మ, పశుసంవర్ధక శాఖ జెడి వెంకటస్వామి, జిల్లా ఉద్యాన శాఖ అధికారి నరసింహారావు, జిల్లా పరిశ్రమల శాఖ జెడ్‌ఎం శ్రీధర్, ఫిషరీష్ డిడి శ్రీనివాసనాయక్, డీపిఓ నాగరాజునాయుడు, ఎస్సీ కార్పోరేషన్ ఈడి సారయ్య, మెప్మా పిడి విశ్వజ్యోతి, వివిధ బ్యాంక్ సిఈఓలు, మేనేజర్లు, బ్యాంకర్లు, ఆయా శాఖల జిల్లా అధికారులు పాల్గొన్నారు.


మాట్లాడుతున్న జిల్లా కలెక్టర్ వినోద్‌కుమార్

# ప్రశాంతి నిలయంలో ఘనంగా మహిళా దినోత్సవ వేడుకలు

## ముఖ్యఅతిథిగా పాల్గొన్న తెలంగాణ హైకోర్టు జడ్జి అలరించిన ప్రియా సిస్టర్స్ గానకచెరి









పుట్టపర్తి రూరల్, నవంబర్ 19 ప్రభాతవార్త ప్రముఖ ఆధ్యాత్మిక కేంద్రమైన పుట్టపర్తి ప్రశాంతి నిలయంలో సత్య సాయి బాబా 99 వ జయంతి వేడుకలలో భాగంగా అంతర్జాతీయ మహిళా దినోత్సవాన్ని ట్రస్ట్ సభ్యుల ఘనంగా నిర్వహించారు. ఈ వేడుకలకు ముఖ్యఅతిథిగా తెలంగాణ హైకోర్టు న్యాయమూర్తి ఎమ్మెస్ సురేపల్లి నంద పాల్గొన్నారు. సత్యసాయి మహా సమాధిని రంగురంగుల పుష్పాలతో ప్రత్యేకంగా అలంకరించారు. మహిళా దినోత్సవ వేడుకలను ఉదయం 8 గంటలకు హైకోర్టు జడ్జి జ్యోతి ప్రజ్వలన చేసి వేడుకలను ప్రారంభించారు. అనంతరం అనంతపురం ,ప్రశాంతి నిలయం క్యాంపస్ లకు చెందిన విద్యార్థినుల వేదమంత్రాలతో, బ్రాస్ బ్రాండ్ వాయిద్య ప్రదర్శన వేడుకలకు ప్రత్యేక ఆకర్షణగా నిలిచాయి. ఈ సందర్భంగా హైకోర్టు న్యాయమూర్తి నంద మాట్లాడుతూ, సమాజంలో మహిళల ప్రాధాన్యతను విపులంగా వివరించారు. మహిళలు కీలక పదవులు చేపట్టి సమాజానికి సేవలందిస్తూ గుర్తింపు తెచ్చుకుంటున్నారని ఆమె కొనియాడారు. మహిళలు ధైర్యంతో ముందుకు సాగాలని ప్రతి ఒక్కరూ తమ సామర్థ్యాలను సమాజానికి చాటాలని ఆమె పిలుపునిచ్చారు. ప్రశాంతి నిలయంలో ఆచారాలు మన సాంప్రదాయానికి అద్దం పట్టే విధంగా ఉన్నాయని కొనియాడారు. ఈ సందర్భంగా జీవితంలో మహిళల భాగస్వామ్యం యొక్క ప్రాముఖ్యతను ఆమె గుర్తు చేశారు. ప్రశాంతి నిలయంలో సత్యసాయి మహా సమాజం దర్శించుకోవడం ఎంతో సంతోషాన్ని కలిగించిందని హైకోర్టు జడ్జి తెలిపారు. అనంతరం ప్రొఫెసర్ డాక్టర్ రాజేశ్వరి 1995 నవంబర్ 19న సత్యసాయి బాబా మహిళలకు ప్రాధాన్య తనిస్తూ మహిళా దినోత్సవం నిర్వహించారని అప్పటినుండి మహిళా దినోత్సవం నిర్వహించడం ఆనవాయితీగా వస్తుందని పేర్కొన్నారు. అలరించిన సంగీత విభావరి ప్రశాంతి నిలయంలో మంగళవారం సాయ ంత్రం ప్రసిద్ధ గాయ కులైన ప్రియా సిస్టర్స్ అద్భుతమైన సంగీత విభావరి కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో వారు ఆలపించిన శివ భక్తి గీతాలు భక్తుల అలరించాయి. తదుపరి ట్రస్ట్ సభ్యులు వీరికి బాబా చిత్రపటాన్ని బహుకరించి సత్కరించారు. అనంతరం హయ్యర్ సెకండరీ విద్యార్థినులచే ఖిసాయి అమృత ధారఖి నృత్య నాటికను ప్రదర్శించారు. ప్రదర్శనలు సాయి విద్యార్థులు చేసిన సాంప్రదాయ నృత్యాలు సూపర్ లను ఆకట్టుకున్నాయి. అనంతరం భజన కార్యక్రమంతో మంగళవారం వేడుకలు ముగిశాయి. ఈ కార్యక్రమంలో సత్యసాయి భక్తులు, సేవాదళ్ సభ్యులు సాయి విద్యార్థులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# త్వరితగతిన ఇళ్ల నిర్మాణాలు చేసుకునేలా చూడండి

## - మున్సిపల్‌చైర్మన్ జె.సి ప్రభాకర్‌రెడ్డి

తాడిపత్రిటౌన్, నవంబర్ 19 ప్రభాతవార్త

లబ్దిదారులు త్వరితగతిన ఇళ్ల నిర్మాణాలు చేసుకునేలా అవగాహన కల్పించాలని మున్సిపల్‌చైర్మన్ జె.సి ప్రభాకర్‌రెడ్డి అన్నారు. మంగళవారం మున్సిపల్ కార్యాలయంలో హౌసింగ్, టిడ్కో ఇళ్లపై అధికారులతో సమీక్ష నిర్వహించారు. ఇళ్ల నిర్మాణాలు ఆలస్యం కావడానికి గల కారణాలు చెప్పాలన్నారు. ఇళ్లు మంజూరు అయి ఎక్కువ రోజులు కట్టుకోకుంటే కొంత టైం ఇచ్చి రద్దు చేసే అంశాన్ని పరిశీలించాలన్నారు. టిడ్కో ఇళ్ల పురోగతిని అడిగి తెలుసుకున్నారు. గత ప్రభుత్వం మారగానే చాలా మంది లబ్దిదారుల ను అనర్హులుగా ప్రకటించారని డిడిలు తీసి దరఖాస్తు చేసుకున్నా ఇళ్లు లేదంటున్నారని తెలిపారు. ఆర్డీటి కాలనీలో ఇళ్లను ఆక్రమించుకున్నారని తమ విచారణలో తేలిందన్నారు. కొందరు నకిలీ ఫోర్జరీ డాక్యుమెంట్లు పెట్టి ఆక్రమించిన పేదల ఇళ్లు అమ్ముకున్నారని ఇళ్లను ఆక్రమించిన, కబ్జా చేసిన పేదల ఇళ్లను అమ్ముకున్న వారిపై చర్యలు చేపట్టాలని అధికారులకు సూచించారు. త్వరలో టిడ్కో ఇళ్లను అధికారులతో కలిసి పరిశీలిస్తామన్నారు. డిడిలు కట్టి ఇళ్లు రాని వారు వుంటే మున్సిపాలిటీలో చైర్మన్ చాంబర్‌లో అర్జీలు అందచేయాలన్నారు. కడప రోడ్డులో 405 మంది బీడీ కార్మికులకు ఇచ్చిన ఇళ్ల స్థలాల్లో ఇళ్లను కట్టించేందుకు హౌసింగ్ అధికారులు పరిశీలించాలన్నారు. అధికారులు, సిబ్బంది అలసత్వం లేకుండా బాధ్యతా యుతంగా పనిచేయాలని ఆయన తెలియచేశారు. ఈ కార్యక్రమంలో తహశీల్దార్ రజాక్‌వలి, మున్సిపల్ కమీషనర్ శివరామకృష్ణ, టిడ్కో ఈఈ సుధారాణి, డిఇ షబానా, హౌసింగ్ డిఇ షెక్షావలి, ఎఇ రాజశేఖర్‌రెడ్డి, మున్సిపల్, సచివాలయం ఉద్యోగులు, తదితరులు పాల్గొన్నారు.



మాట్లాడుతున్న జె.సి ప్రభాకర్‌రెడ్డి

# లింగ వివక్షత నిర్మూలన పై అవగాహన సదస్సు

బుక్కరాయసముద్రం నవంబర్ 19 ప్రభాతవార్త

బుక్కరాయసముద్రం మండల పరిదిలోని డాక్టర్ బిఆర్ అంబేద్కర్ గురుకుల పాఠశాల కొర్రపాడు నందు మంగళవారం ప్రాథమిక ఆరోగ్యకేంద్రం వైద్యాదికారి వినోద్‌కుమార్ ఆధ్వర్యంలో లింగవివక్షత నిర్మూలన పై అవగాహన కార్యక్రమం నిర్వహించడం జరిగిందన్నారు. ఈ కార్యక్రమంలో ఆరోగ్య విద్యాభోధకురాలు మాహేపర్వీన్ మాట్లడుతూ బాలికలు అందరూ సంపూర్ణ ఆరోగ్యం తో ఉండి ఉన్నతమైన చదువులు చదివి మంచి ఉన్నత మైన ఉద్యోగం సాదించాలని ప్రతి ఆడపిల్లలు వివాహ వయసు తప్పనిసరిగా 18 సంవత్సరాలు పూర్తికావాలని అలాగే అబ్బాయి వయసు 21 సంవత్సరాలు పూర్తికావాలన్నారు. ఆడపిల్లలు, మగపిల్లలు ఇద్దరు సమానమే ఇద్దరిలో ఎవరు ఎక్కువ తక్కువ కాదని అలాగే బాల్య వివాహాలు జరగరాదనీ ఆడపిల్లకు 18 సంవత్సరాల లోపు వివాహంచేయరాదనీ ఇది చట్టరీత్య నేరమన్నారు. అలా చేసిన వారికి జైలు శిక్ష ఖాయమని లింగనిర్ధారణ పరీక్షలు కూడ నేరమని చిన్నవయసులో వివాహంచేయడం వలన మాతృశిశువు మరణా లు జరుగుతాయని తల్లి బిడ్డలకు ఆరోగ్య పరంగా క్షేమం కాదని చిన్నవయ సులోనే గర్భధారణ చాలా ప్రమాదమని తెలిపారు. అలాగే బాలికలందరు రక్తహీనత లోపంతో ఉండా రాదనీ ప్రతి ఒక్కరు పౌష్ి కారం తీసుకోవాలని అలాగే భోజనానికి ముందు మల విసర్జన తరువాత చేతులు సబ్బుతో శుభ్రం చేసుకోఎ ాలన్నారు. ఈ కార్యక్రమంలో సిహెచ్‌ఓ మోహన్‌బాబు, పర్వీన్, విజయలక్ష్మి, గురుకులపాఠశాల సిబ్బంది, సూపర్ వైజర్ కేశవయ్య, ఆరోగ్యకార్యకర్త రాజేంద్రప్రసాద్, ఎఎన్‌ఎం రామలక్ష్మి ఆశావర్కర్లు తదితిరులు పాల్గొన్నారు.


అవగాహన సదస్సులో మాట్లడుతున్న వైద్యాదికారి వినోద్‌కుమార్

# డిసెంబర్ 23 24 తేదీలలో సిపిఎం జిల్లా మహాసభలు

అనంతపురం క్లాక్ టవర్. నవంబర్ 19.ప్రభాతవార్త

సిపిఎం పార్టీ జిల్లా మహాసభలను అనంతపురం నగరంలో డిసెంబర్ 23 24 తేదీలలో జరపాలని ఆ పార్టీ జిల్లా కమిటీ నిర్ణయించంది. ప్రతి మూడు సంవత్సరాలకు ఒకసారి శాఖ నుండి అఖిలభారతం సాయి వరకు మహాసభలు జరుపుకోవడం సిపిఎం అంతర్గత ప్రజాస్వామ్య పద్ధతి మూడు సంవత్సరాలుగా చేసిన కృషిని సమీక్షించి రానున్న మూడు సంవత్సరాలకు చేపట్టాల్సిన కర్తవ్యాలను నిర్ణయించే అత్యున్నత వేదిక మహాసభలని తెలిపారు. రైతు, కార్మిక, ప్రజా సమస్యల పరిష్కారం కోసం పనిచేస్తున్న సిపిఎం మహాసభల జయప్రదానికి నగర ప్రజలు సహకరించాలని ఆయన కోరారు. కేంద్రంలో బిజెపి ప్రభుత్వం వెరకబడిన ప్రాంతాల పట్ల వివక్షపూరిత వైఖరితో నిర్లక్ష్యం చేస్తున్నది రాష్ట్రంలో కూటమి ప్రభుత్వంలో భాగస్వామిగా ఉన్న బిజెపి మతత్వ భావాలను విస్తరింపజేసేందుకు అనేక ప్రయ త్నాలు చేస్తున్నది. వీటికి ప్రత్యామ్నాయంగా సిపిఎం రాజకీయ విధానాన్ని ప్రజల్లోకి తీసుకు వెళ్లడానికి కృషి చేస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో సిపిఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు ఓ నల్లప్ప, ఎం బాలరంగయ్య, ఎస్. నాగేంద్ర, వి. సావిత్రి, జిల్లా కమిటీ సభ్యులు వి రామిరెడ్డి, రామాంజనేయులు, నాగమణి, నిర్మల, జగన్, అచ్యుత్, మల్లికార్జున, తరిమెల నాగరాజు, చంద్రశేఖర్ రెడ్డి, భాస్కర్, వెంకటనారాయణ, గోపాల్, ముత్తుజ, ఇర్ఫాన్, చంద్రిక, పరమేష్ తదితరులు పాల్గొన్నారు

# విద్యుత్ భారాల ప్రతిపాదనను ఉపసంహరించుకోవాలి

అనంతపురం క్లాక్ టవర్. నవంబర్ 19.ప్రభాతవార్త

2023 24 సంవత్సరానికి ట్రూ ఆఫ్ చార్జీల ప్రతిపాదనలపై ఈనెల నాలుగో తారీఖున బహిరంగ నోటిఫికేషన్ ద్వారా ప్రజల అభ్యంతరాలను అభిప్రాయాలను ఏపీ విద్యుత్ నియంత్రణ మండలి కోరింది. ఈరోజు గణేనాయక్ భవన్ లో జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు బి. శ్రీనివాసులు అధ్యక్షతన జరిగిన సిపిఎం జిల్లా కమిటీ లో చర్చించి తమ అభ్యంతరాలను నియంత్రణ మండలి కార్యదర్శి ఫ్యాక్స్ ద్వారా పంపినట్లు ఆ పార్టీ జిల్లా కార్యదర్శి వి రాంభూపాల్ తెలిపారు విద్యుత్ పంపిణీ సంస్థలు చేసిన ప్రతిపాదన వల్ల వినియోగదారులపై 11820 కోట్ల రూపాయల భారం పడుతున్నది 2023 24 సంవత్సరంలో వినియోగించుకున్న విద్యుత్ పై యూనిట్ కు ప్రతినెల అదనంగా 50 పైసల నుండి రెండు రూపాయల 50 పైసల వరకు భారం పడుతుంది నెల రోజుల క్రితమే 6,072 రెండు కోట్ల రూపాయలు భారం వేసారని ఆయన తెలిపారు. విద్యుత్ వారాలు వేయమని ఎన్నికల ముందు కూటమినేతలు ఇచ్చిన హామీకి విరుద్ధంగా భారాలు వేయడం సరికాదని తక్షణం విద్యుత్ కంపెనీలు చేసిన ప్రతిపాదనలను ఉపసంహరించు కోవాలని డిమాండ్ చేశారు. గతంలో వైసిపి అమలు చేయడానికి ప్రయత్నించిన స్మార్ట్ మీటర్లను ప్రతిపక్షం లో విమర్శించిన తెలుగు దేశం కూటమి నేతలు నేడు అదే విధానాన్ని కొనసాగిస్తున్నారని విమర్శించారు. స్మార్ట్ మీటర్లు ఏర్పాటును ప్రజల తరపున అడ్డుకోవాలని నిర్ణయించారు.



విద్యుత్ భారాల ప్రతిపాదనను ఉపసంహరించుకోవాలి

# కురుకుంటలో పొలం పిలుస్తోంది కార్యక్రమం నిర్వహణ

అనంతపురం రూరల్,నవంబర్19ప్రభాతవార్త:

అనంత రూరల్ మండలం కురుకుంట,సజ్జలకాలువ పంచాయితీలోని రైతు సేవా కేంద్రాల సమీపంలోని రైతుల పొలాల్లో ఏడిఏ రవి,ఏఓ శశికళ పొలం పిలుస్తోంది కార్యక్రమం నిర్వహించి రైతులు వేసిన కంది మరియు శనగ పంటలను పరిశీలించి రైతులకు కంది మరియు శనగ పంటలలో వచ్చు చీడ పీడల నివారణకు గల సస్యారక్షణ చర్యల గురించి సలహాలు ,సూచనలు చేసి రైతల సందేహలను నివృత్తి చేశారు. అనంతరం రైతులు వేచిన కంది పంటను పరిశీలించారు. రైతులు ట్రాక్టర్లు పనిముట్లు కావలని కోరడంతో ప్రభుత్వం నుంచి వచ్చిన వెంటనే వాటీని రైతులకు అందజేస్తామన్నారు. ఈ కార్యక్రమంలో ఏఈఓ మురళికృష్ణ, ఉద్యాన విస్తరణ అధికారి రామాంజినేయులు, రైతులు నారాయణస్వామి, నారాయణ, ఓబుళపతి, ఓబులేసు, జయరాం నాయుడు, వెంకటేష్, సాయి, పరమేష్, రాముడు, పూజారి నారాయణ, తిరుపతి నాయుడు, రైతు సేవా సిబ్బంది సంధ్య తదితరులు పాల్గొన్నారు.

**విస్తృతంగా టిడిపి సభ్యత్వ నమోదు కార్యక్రమం**

అనంత రూరల్ మండలం చిన్నంపల్లి గ్రామ పంచాయితీలో రాప్తాడు ఎమ్మెల్యే పరిటాల సునీత ఆదేశాల మేరకు గ్రామ సర్పంచ్ శివశంకర్, టిడివి నాయకులు విస్తృతంగా టిడిపి పార్టీ సభ్యత్వ నమోదు కార్యక్రమం నిర్వహించి మంగళవారం ఒక్క రోజే 108 మందితో టిడిపి పార్టీ సభ్యత్వం చేయించడం జరిగిందని వారు తెలిపారు.



కురుకుంటలో పొలం పిలుస్తోంది కార్యక్రమం నిర్వహిస్తున్న అధికారులు.